778

Reg. No. 757

అభినవసరస్వతి

యను నొక మాసపత్రిక.

నాగరఖండ స్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు
జానపాటి పట్టాభిరామశాస్త్రిచే
ప్రచురింపఁబడుచున్నది.
జానపాడు.

సంపుటము 20 | 1928 సం॥ నవంబరు డిశంబరు నెలలు | సంచికలు 8,9

విషయములు.

చందానిర్ణయము సంవత్సరమునకు

పోషకులకు రు 25 0 0 సహాయులకు రు 5 0 0
రు 10 0 0 చందాదారులకు 3 0 0

... Chandrika Press, Guntur,
... by the Editor, Astavadhani
... hirama Sastry,
..., Swarnakaravyavaharam
... tc.

ప్రధానపోషకులు.

౧ శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్ష స్వాములవారు, కొండారెడ్డిపల్లె.
౨ శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరి స్వాములవారు, జగిత్యాల్
౩ బాకరాజు పరాంకుశరావు దేశాయి గారు. యాదవరం.
౪ రామసింగు గారు– నెల్లుట్లపాపురసంస్థానముల మేనేజరు– నెల్లుట్ల.
౫ శ్రీమద్వెంకట శేషారెడ్డి రామచంద్రారెడ్డి దేశముఖు గార్లు, అల్లాదుర్గసంస్థానము.

పోషకులు.

౧ రాజా వెంకటాద్ర్యప్పారావు, బహదరు జమీందారుగారు–నూజవీడు.
౨ గూడూరి వీరసాంబశివరావు సర్దేశపాండ్యా గారు, మానుకొండూరు
౩ జాగర్లమూడి కుప్పుస్వామినాయఁడుగారు, కారంచేడు
౪ నెల్లుట్ల నరసింహారావుగారు, జనగాం
౫ లింగాల వెంకటరెడ్డి దేశముఖు గారు, కుందవరము
౬ రంగాచార్యులుగారు, ముక్త్యారు, దేశముఖు, మసీదుపల్లె.
౭ చారబుడ్డి రత్నారెడ్డిపటేలుగారు, న్యాలపోగుల
౮ రామయాంబికా పుస్తకభాండాగారము, లక్ష్మీనర్సాపురము.
౯ తంగెడ నరసింహారావుగారు, కరణం, మోర్జంపాడు.
౧౦ టి. లక్ష్మణసింగుగారు, జనగాం
౧౧ రాజా మంత్రిప్రగడ వెంకటహనుమంతరావు, రాఘవరావు గార్లు, లింగగిరి.
౧౨ పిసుపాటి వెంకటరాయశర్మగారు, కరవది
౧౩ శ్రీ శ్రీ జగద్గురు అభినవ విరూపాక్ష పీఠాధిపతులు, కాకినాడ.
౧౪ శ్యామాపంతుల వెంకటేశ్వరరావుగారు, తహశీల్దారు, పాకాల.
౧౫ కొత్వాలి వెంకటేశ్వరరావుగారు, సంగెం
౧౬ లింగాల రంగారెడ్డి దేశముఖుగారు, గణపురం,
౧౭ రాజా కందుకూరు సూర్యప్రకాశరావు బహద్దరు, జమీందారుగా –దేవిడి.
౧౮ సాకుంట కిషన్‌రావు దేశముఖ్ గారు, జరితాల.

సహాయులు

౧ కాకుమాను హనుమయ్యగారు, నర్సారావుపేట
౨ మెదక్ కిషన్‌రావు దేశముఖుగారు, నల్లపల్లి
౩ బీరకాయల హనుమంతరావు దేశపాండ్యాగారు
౪ లక్ష్మీనరసింహస్వామివారు, యాదగిరి
౫ నెల్లుట్ల కేశవరావు దేశముఖుగారు,
౬ వావిళ్ళ వెంకటేశ్వరశాస్త్రిగారు,
౭ పెద్దిభట్ల వీరయ్యగారు, ప్లీడరు బె
౮ తిప్పరాజు కామేశ్వరరావుగారు,

అభినవసరస్వతి

సంపుటము	జానపాడు	సంచిక
౨౦	విభవ సం॥ కార్తికమార్గశిరమాసములు	౮, ౯

కాశీయాత్ర

తీర్థయాత్రాప్రసంగమునఁ గాశీరామేశ్వరములే మొట్ట మొదటఁ గట్టెదుట వచ్చి కనుపట్టుట యెట్టివారికిని ననుభవసిద్ధము. అందు మొదటిది దీప్త్యర్థముగల కాశృధాతువునుండి పుట్టినదగుటఁ గాశినాఁ బ్రసిద్ధివడసెను. దానికి వారాణసియనియు నవిముక్తక్షేత్ర మనియు నిట్లే నానావిధములగు నామాంతరములు గలవు. వరుణా నదియొక్కయు నసీనదియొక్కయు మధ్యనగరమగుట వారాణసి యనియుఁ బార్వతీపరమేశ్వరులచే విడువక వసింపఁబడునది కావున నవి ముక్తక్షేత్రమనియుఁ జెప్పఁబడియెడు. వారాణసినే దేశ్యమున బనా రసియని వాడుచున్నవారు. అయ్యది గంగాతీరమున కలంకారము. గంగాయమునాసరస్వతులు ప్రయాగక్షేత్రంబునఁ గలసిన జలప్రవా హమే యచటఁ బ్రవహించును. కావునఁ గాశీగంగాస్నానమువలన నదీత్రయస్నానఫలమును సంప్రాప్తమగు. ఆపట్టణమంతయు గంగను

రమున నే మహోన్నతహర్మ్యములతో నిర్మింపఁబడి

సీనది మొదలు వరుణానదిపర్యంతము గంగాతీరము దృఢ

సోపానములతో ఉర ఘట్టములుగలిగి యాఘట్టములం

ల్పాదులు చెప్పుచును దపోనిష్ఠాగరిష్ఠులగుచును

గాషాడుచును బ్రాహ్మణులు తాళపత్రి

గల్పించుకొని మహర్షులుంబోలె నుం

న్నులే. ప్రతిదేవాలయముముందఱను

మున్న దుకాణములే. ప్రతిదుకాణము

నొద్దను గుంపులుగుంపులుగఁజేరి పూర్వోక్తపూజోపకరణముల బేర మాడువారే. ప్రతిబేరగానికిని శతావధానులుంబోలెఁ బ్రత్యుత్తరము చెప్పుచును వలసినవస్తువుల నొసంగుచును గ్రయధనంబును స్వీకరించుచును సహస్రాక్షులై జాగరూకతతో వర్తించు దుకాణదారులే. ప్రతిదుకాణదారుఁడును బహుమూల్యవస్తుస్థాపనతో మిద్దెలను మేడలను వసించువారే. ప్రతిమేడయు నేడంతస్తులదే. ప్రత్యంతస్తునను యాత్రికజన కలకలమే. ప్రతియాత్రికుఁడును నన్నపూర్ణావిశ్వనాథాది దేవతలపైనుండి తీసి ప్రసాదపూర్వకముగఁ బూజారులిచ్చిన పుష్పమాలలచే నలంకృతుఁడై యుండువాఁడే. ఆహా ! ఎట్టినాస్తికునకును నాక్షేత్రమును సందర్శించిన తత్క్షణము భక్తి ప్రభవించితీరుఁగదా ! ఇతరవ్యాపారంబుల నెట్టియకృత్యము లొనరించినను నా గంగాస్నానంబునను నన్నపూర్ణావిశ్వనాథ ధ్యానంబునను దదభిషేకాంబుపానంబునను దత్కథాగానంబునను దదాలయయానంబునను దత్ప్రేక్ష్యులు సర్వపాపవినిర్ముక్తులై శివపదంబు భజించుటకు సంశయముండదు. దానికిఁ గలిగియున్న ముక్తిక్షేత్రనామ మన్వర్థము. ఆక్షేత్రంబున విశ్వనాథుఁడు విడువక కాపురంబుండి యచట మరణించు పశుపక్ష్యాదులకుసహితము దక్షిణకర్ణంబునఁ దారకబ్రహ్మోపదేశముసేయునని సుప్రతీతి. అందులకుఁ
మరణాన్ముక్తియను నభియుక్తోక్తియే యాదర్శము. తద
నిప్పటికిని నచటఁ బ్రాణములువిడుచు మనుష్యులకే
దులకును దక్షిణకర్ణం బూర్ధ్వంబుగ నుండియు
అట్టిమహిమగలదియగుటనే మున్నొకక
నను రాత్రిందివములును గాశికాశి
తగినంత ధనమును దీరికెయు లేన్ని
గనుగొందునని కలనైనం దలంపనై

బ్రాహ్మణమహాసమ్మేళనమని యట నొక్క మహాసభకు యత్నింపఁ
బడియె. ఆయత్నించినవారియం దగ్రగణ్యుఁడగు ననంతకృష్ణశాస్త్రిగా
రఖిలదేశపండితుల నందు రప్పింపఁదలఁచి యాంధ్రాదివార్తాపత్రికలం
దా సభావృత్తాంతముం బ్రకటింపఁజేయుటయే కాక మహనీయులగు
మల్లాది రామకృష్ణవిద్వచ్ఛ్రయనులుగా రాస్థానవిద్వాంసులుగాఁగల
పుష్పగిరిపీఠాధిపతుల సన్నిధికిం జనుదెంచిరి. తనయభిప్రాయమును
గనఁబఱచిరి. పీఠాధిపతులు ప్రీతులై తమపీఠమునకుఁ బ్రతినిధులుగా
నిరువదినలుగురుపండితులఁ బంపుట కియ్యకొనిరి. తన్నామనిర్దేశమున
నస్మదీయమును నందుఁ బొందుపఱచిరి. కాశీసభ కనుపువారిలో
మిమ్ములను జేర్చుకొంటిమి, మీ కందరుగుటకుఁ దీరికయున్నదా లేదా
యని నాకును నొక శ్రీముఖ మంపిరి. అంతటి పుష్పగిరి సంస్థానికు
లనుపుట; అఖిలభారతవర్షీయ బ్రాహ్మణమహాసమ్మేళనమున కరుగుట;
తలవనితలంపుగాఁ గాశీయాత్ర క్రిమ్మఱ లభించుట; ఇంతకెక్కువ
యేమియున్నదని యవశ్యము నరిగెదనని యాపీఠస్వాములకు విజ్ఞాపన
మంపుకొంటిని. ఇరువది నలుగురు పండితులపేరులు విలిఖించి వారు
కాశీసభవారికిఁ బంపించిరి. తత్సభవారు సమ్మేళనమందుఁ జర్చింపఁ
దగిన శాస్త్రీయవిషయముల సకలభూసురులకుఁ దెలియఁజేయుటకై
ప· ... ంపమున సంసిద్ధపఱచి ముద్రింపించి తత్పత్రింబులఁ
... దపాలాద్వారంబునఁ బంపించిరి. వార్తాపత్రికలం
... ష్పగిరిస్వాములవారు తమపండితులకుఁ దామును
... పిరి. పలుమంది భారతవర్షీయ బ్రాహ్మణపండి
... రములు వ్రాసి పైసభవారికిఁ బంపు
... నను వ్రాసి పంపుకొంటిని. కాని
... అస్మత్కాశీయాత్ర కంతరాయము
... పుష్పగిరిపీఠసన్నిధికిఁ బోనెంచిన నేను

దుదకు దేవీనవరాత్రములకేని చనలేకపోయితి. బెజవాడవఱకరిగియుఁ దిరిగివచ్చితి. ఇట్టిసంగతులు కనిపెట్టియే కాఁబోలు స్వామాత్యసహితంబుగనే చతుర్వింశతి సంఖ్యావంతులను సభకుఁజేర్పవలసిన పీఠాధిపతు లెవరి రైల్చార్జీలు వారికిఁ బంపివేసిరి. మణియార్డరులు తీసికొని పండితు లెవరిపీలువెంబడి వారు వెళ్ళఁజొచ్చిరి. మాప్రాంతములనుండి సభకుఁ జనవలసినవారము శంకరమంచి లక్ష్మీనారాయణశాస్త్రియు, నేనును నిరువురము చిక్కితిమి. ఈయిరువురమైనను గలసిపోద మని లక్ష్మీనారాయణశాస్త్రి నారాకకు నిరీక్షించుచు నిలిచియుండె. అనేకసంకటము లడ్డుపడుచున్నను నవలఁద్రోసి చివరకు లక్ష్మీనారాయణశాస్త్రియు నేనును నాశ్వయుజబహుళ తృతీయాతిథిని బయలుదేరి కలకత్తా రైలుమార్గము జలప్రవాహమున విలయింపఁబడుటచే సికింద్రాబాదామార్గమునఁ జెటిరెం డుపవాసములతో సప్తమి వేకువజామున నవిముక్తక్షేత్రముం బ్రవేశించితిమి. ఎచటికేగుటకును నెఱుకలేక ప్రప్రథమము భాగీరథీపరిసరముననే పదము వెట్టితిమి. అప్పటికైనవి యైదే గంటలు. కాని మధ్యేమార్గంబుననే మాకు గంగాజలస్నాతులై కాశీవిశ్వనాథా యని గళము లెత్తి యుచ్చరించుచుఁ బలుమంది యెదుఱువచ్చిరి. గంగాపుత్రులో కాశీపురోహితుల గుమాస్తాలో కాని యెవరుమీర, లెటనుండివచ్చుచుంటి ర ... కమా
వచ్చి యడుగఁగడఁగిరి. అప్పుడే వీరి యధీనమున
కుడువవలసివచ్చునని కాఁబోలు మా లక్ష్మీనారాఁ
యేదో దేశమనియు మహాసభకు వచ్చుచుంటిమని
మాట తోపకుండ జవాబుఁజెప్పుచుఁ ...
డెక్కడికో యెదుఱుగాఁబోయి యాతి
మాయింటికిరమ్మని మాయాప్తులైన గ
తుల గుమాస్తాలును గలవరపెట్టుచుఁ ...

చేసెను. తరువాత దశాశ్వమేధఘట్టమ్మునఁ ద్వరితంబుగఁ బ్రవేశించి యవగాహన మాచరింప నంభస్సుల దిగుటయు నైదుగంటలయవసర మునసే యవకాశము చిక్కకపోయెను. అట్లె నెట్టుకొని గంగే మంగళ తరంగిణి యని మరలదొరకిన సురనదీస్నానమునకు మనంబుల నుప్పొం గుచు స్నాతులమై యొకటి రెండునిముసములకే యొడ్డున కెక్కి నలు దెసలుం దిలకించుటయు ధవళవస్త్రధారులును భస్మోద్ధూళితవిగ్రహు లును త్రిపుండ్రాంకితలలాటులును రుద్రాక్షమాలాలంకృతులును నై జపించువారును దపించువారును ధ్యానించువారును ప్రాణా యామంబులుపట్టువారును పారాయణంబులుసేయువారును నొంటి కాలనిలిచియు నూర్ధ్వబాహులయియు నుద్యదుష్ణకిరణస్మరణ మొన రించువారును నుచ్చైస్స్వరంబునం గీర్తించువారును తాళనారికేళపత్ర నిర్మిత విశాలాతపత్రాధోభాగంబుల విస్తృతపీఠంబులపయిం గూరు చుండి విస్ఫుటాక్షరంబుల విదేశాగతులగు వివిధవర్ణజనంబులకును స్నానసంకల్పంబులు చెప్పువారును సంకల్పములుచెప్పిన ఘట్టబ్రాహ్మ ణులకుఁ దమతమశక్తికొలంది దక్షిణలిచ్చువారును సానలఱుగ గంధ ములు దీయువారును దేవతార్చనలు సేయువారును నటనుండు స్థిర లింగంబుల కభిషేకించువారును గంగాంభఃపూర్ణకమండలులును బుష్ప ...లగు పూజాపాత్రలును గరంబులధరించి కాశీవిశ్వే ...బునకుఁ జను కడంక గమనోన్ముఖులగువారును ...మేమును భస్మాలంకృతగాత్రులమై సంధ్యా ...ర్తించుకొని పూర్వోక్తపుణ్యపురుషులం బొడ ...టంబు లొక్కొక్కటి దాఁటుచు నెక్కిఁగినవా ...నెంచుచుం బోవఁబోవ నొక యున్నత ...బునిండ వెలిబూదినలంది గౌడరుద్రా ...కం ద్రిప్పుచు బ్రహ్మతేజంబుతో

స్ఫురద్రూపంబున విరాజిలు మల్లాది రామకృష్ణ విద్వచ్ఛయనులు
గారు సతృతీయపుత్రకంబుగా దర్శనమిచ్చిరి. పండితాగ్రణులును
విశేషించి మాకు గురువులును నగు నమ్మహానీయుల యంఘ్రిపద్మం
బులం బడి యభివాదమాచరించి యానందాశ్రువుల నందుఁ గార్చుచు
నరనిముస మూర్లుంఘటయు నత్యనుకంపమై నస్మద్గాత్రంబు లాత్మ
హస్తంబున నిమిరి లేవఁదీసి కుశలప్రశ్నలడిగి యుపవాసకృశులమైన
మమ్ముఁ దమవసతికి వెసం గొనిపోయిరి. వారు కాశికలోని తీర్థపురో
హితులం దెన్నికగన్న గణేశజోహాసీగారి గృహమున విడిసియుండ
మేమును నచటఁ బ్రవేశించితిమి. గణేశజోహాసీగారు కరుణాళువులు.
అంతయిమ్మనియు నింతయిమ్మనియు యాత్రికుల నాయాసపెట్టక
యర్పించినంత తీసికొని యాత్మహర్మ్యంబుల నఖిలసౌకర్యంబులు
గలుగఁజేయుచు యశమార్జించియున్నవారు. అటువంటివారియింట
నునికియు నస్మదాచార్యు నాశ్రయమును నాయనయైనను నర్థాంగ
లక్ష్మీసహితుఁడయియే యరుదెంచుటయు నాయమ యంతేవాసుల
నాత్మజులంబోలె నాదరించునదియు నట్టిసోమిదేవమ్మ హస్తము
మీఁదుగా నహరహము నన్నముదొరకుటయు - అహాహా ! యస్మద
దృష్టము పండుపండెను. యాత్రికులు క్షేత్రమునం బ్రవేశించిన దిన
మాచరితక్షురకర్ములై తీర్థోపవాసమొనరించి మఱునా ... నమ
పెట్టుకొనుట విధివిహితమైనను నదివఱకే రెం డ
యుండుటచేతను నదియునుంగాక మాయాగమనము
యై తీర్థయాత్రాప్రధానము గాకుండుటచేతను
మైన వేదపురుషు నారేగింపు ౧౨ గంటలనుఁ
చేతను నానియమము మార్చుకొన వ
దర్శనార్థ మచ్చటచ్చటి కరిగివచ్చి భ
దత్సభాకార్యమే నాలుగుదినములు

విశ్వేశ్వరసందర్శనము తప్ప నితరయాత్రాకృత్యము లెవ్వియు నిర్వర్తింపఁబడవు. అట్లాయహశ్చతుష్టయము నరుగుటయు యాత్రాకృత్యంబుల కవుకు కడఁగితిమి. లక్ష్మీనారాయణశాస్త్రి యిప్పటికి మూఁడు నెలలనాఁడే యాయాత్ర చేసివచ్చినవాఁడగుట విష్ణుపదీస్నాన విశ్వేశ్వర దర్శనాదికము దప్ప వేఱువిధు లనావశ్యకములయ్యెఁగాని యెనిమిదేండ్ల నాఁడు వచ్చిన నాచే నెల్లకృత్యంబులును నిర్వర్తనీయంబులే యైనయవి. రామకృష్ణచయనులుగారును జావలి శ్రీరామశాస్త్రి గారును దోడుగా ముందు 3 రూపాయలతోఁ బ్రాయశ్చిత్తము చేయించుకొని మజ్జనార్థమై మణికర్ణిక కరిగితిమి. మణికర్ణికయని గంగానది యొడ్డున నొక పుష్కరిణి. తొల్లి హరి యందుఁ గ్రుంకి యక్షిపద్మంబుల నభవు నర్చించి చక్రింబుఁబొందెనని పురాణప్రసిద్ధి. అందుననే కాఁబోలు నాక్షేత్రంబున కెల్ల నది యత్యంతపుణ్యతీర్థమై యలరారెడు. మున్ముం దందు స్నానము సేసినఁగాని యాత్రాఫలము సిద్ధింపదఁట. దానికి గంగాపుత్రులు రక్షకులు. కాశీప్రయాగలలో గంగాపుత్రులని కొన్ని వేలమంది యున్నవారు. కాశిలో మణికర్ణికా స్నానమును బ్రయాగలోఁ ద్రివేణీస్నానమును వారియాజ్ఞవినా చేయుటకు వీలులేదు. స్నాతుకాము లందఱును దలకురూపాయిపావలా

వారి తీరవలయును. అట్లు మువ్వురమును 3 రూపాయి

పుష్పములకై మఱిరెండేసియణాలును వారి కొసంగి

దిగితిమి. పంచదశవత్సరప్రాయముగల గంగాపుత్రుఁ

డొకడ నందుదిగి యొకటే కొబ్బరికాయయు రెండే

తరువాత నొకరిచేతులం బెట్టి యేదో (మణికా

ప్పి మాచేఁ బఠింపించి స్నానము చేయుఁ

యయే యందఱిచేతులం దిరుగుచుం

రెండేసియణాలుమాత్ర మీయక

తప్పదు. మహాపండితులైన మల్లాది రామకృష్ణచయనులుగారును
నర్భకుఁడనిపించిన యపశబ్దభూయిష్ఠమును నస్ఫుటాక్షరమును నైన
యాశ్లోకముం బరించి హాసింపం గడంగిరి. అదియంతయుఁ దక్షేత్ర
బలము తత్రత్యు లెటువంటివారైనను దదుక్తవిధంబునం బ్రవర్తించి
దక్షిణ సమర్పింపకున్నఁ దద్యాత్ర నిష్ఫలమగునని క్షేత్రమాహాత్మ్య
ములు చాటుచున్నవి. అందువలననే పండితులైనను బ్రభువు
లైనను క్షేత్రపురోహితు లడిగినంతయిచ్చి చెప్పినట్లు చేసివత్తురు.
లేకున్న రూపాయిపావలాయిచ్చి యాపుష్కరిణినే మునుఁగకున్న
మణికర్ణికా ఘట్టముననే స్వచ్ఛమైనగంగలోనే యేలమునుఁగఁ
గూడదు-ఆగంగోదకమునే యందుఁజేర్చుచుందురుకదా! అంతమేమును
దాన మునిఁగి మీఁదికెక్కుటయే తడవుగా ముగ్గురికిని ముగ్గు రంబ
ష్ఠులు సిద్ధమైయుండిరి-కూర్చుండఁబెట్టి గొఱుగనారంభించిరి- మూఁడు
నిముసములలో ముగిసె క్షౌరము-మూతిమీఁది వెండ్రుకలుమూఁడుం
డనేయున్నవి-ఎట్లుచేసినను నిబ్బడిచార్జి తప్పినదికాదు-అట్లుకాక మూ
గురకే మఱింతసేపుచేసిన ఘట్టమంతయుం బట్టకుండనుండు నితరయా
త్రికుల కేమిచేయుదురు ? చదువరులారా ! మంగలులు వీరు మువ్వు
రే యుండిరని యనుకొనకుఁడు-వారును వలసినంతమంది కలరు-అంద
ఱికిని దొందరయే-దీనికంతటికిని యాత్రికబాహుళ్య
మరల మణికర్ణికాఘట్టమున దిగి మజ్జనంబొనరించి
మున మైలఁబడకుండ మాధ్యాహ్నికము నిర్వర్తించ
కాకపోయెను-ఎన్ని పరులని మునుఁగఁగలము ?
టిమి-ఒక్క యాఘట్టమున నావేళనే
వేళల నాక్షేత్రమున నాగంగానది న
యునియు మడియనియు వివేచించుట
ణులో యెవరుకారో యెవరికేమె

వారే. అందఱును నర్ఘ్యములు విడుచువారే-అందఱును జపించువారే-
తపించువారే-పూజించువారే-కీర్తించువారే-ఆహా ! అదియంతయు
నవలోకించి యాయానంద మనుభవించుట కనేకజన్మార్జితాత్యంత
పుణ్యము గావలయునుగాని యలంతుల కలవియగునది కాదుచుఁడీ-
అనంతరం బడుగడుగునను నలరారు నాయాయి శివలింగముల కభి
షేకించి యర్చించుచు నరిగియురిగి యస్మదావాసంబు లాశ్రయించి
యల్పాహారంబుల నానాఁడు వెళ్ళించి మఱునాఁడు తీర్థశ్రాద్ధములు
పెట్టుకొంటిమి. ఆమఱునాఁడు నిత్యయాత్ర. నిత్యయాత్రయనఁ గాశీ
వాసులేమి యన్యులేమి ప్రతిదినమును జేయవలసిన యాత్ర- కాని
యెవరో ప్రాపంచికకార్యములు విశేషించి లేనివారు ప్రత్యహముం
జేసినను జాలమంది తీరికనుబట్టియు శక్తినిబట్టియు జరుపుచుందురు-
అదెద్దియన

శ్లో॥ విశ్వేశం మాధవం ఢుంఢిం దండపాణించ భైరవం ।
వందే కాశీం గుహాం గంగాం భవానీం మణికర్ణికాం ॥

అను శ్లోకమం దుదాహరింపఁబడిన దైవతదశకమును దర్శిం
చుట. ఇందు ఢుండి భవానీ విశ్వేశులమాత్ర మందఱు నహరహము
నవలోకించుచునే యుందురు. భైరవుని వారమున కొకమాఱైనను
వలగొని వత్తురు. ఢుండియనఁ దన్నామక గణపతి. ఆయన విశ్వేశ్వ
రాలయమార్గమునఁ బ్రాంతమందే పరంగెడిని. వీరిని దర్శింపకుండ
కాశ [illegible] కి వెళ్లుటకు వీలే యుండదు. అందువలన “ నాఁడా
” యను నార్యోక్తి యర్థవంతమై తీరెడిని. ఇఁక
కారావృతంబగు సదనంబున లింగాకారంబునం
ను. ఈలింగ మితరశివాలయంబులంబోలెఁ బాన
కాదు. భూమిమట్టమునకంటె గుంటగానుండు
స్థితము. అందువలన నాలింగం బభి
దృశ్యమేయగుచుండెడు. కాని యట్టి
వర్చకు లవి తోఁడి యవలఁబోయు
నే యంగములం జల్లుకొని యాచమించి

యరుగుదురు. అట్టిలింగంబున కంతరము లేకుండ నహోరాత్రంబులు నభిషేక మగుచుండును. అదియు నందఱికి నలభ్యము. బ్రాహ్మణుఁడనక శూద్రుఁడనక చతుర్వర్ణములవారికిని సంసేవ్యమై యాలింగమెప్పుడేగి యీక్షించి సాక్షాత్కరించుకొనుటకు నెవరి యభ్యంతరమేమియు లేకుండినను నతిజనసంబాధమున ననేకుల కభిషేకించుటకే కాక యాలోకించుటకే యశక్యమగుచుండును. ఈదినమాదిన మనక యేదినము నీయాలయంబున నిదేభంగి యొసంగెడిని. విశేషకాలములయం దింతకన్నను విశేషము. అయ్యాలయ మనాదిసిద్ధమైనది కాదు. అది యవలనున్నది. అద్దాని నౌరంగజేబు కూలఁగొట్టుకాలమున విశ్వేశ్వరలింగ మటనుండి వెడలిపోయి నర్మదానదిఁ బ్రవేశించి యయ్యుపద్రవ ముపశమించుపై యమునాబాయియను నొక మహారాష్ట్రరాజ్ఞికి మొదటఁ గలం జెప్పి పిదప నా నర్మదానదిం గ్రుంకునెడ నాపెహస్తంబులకుఁ దగిలెననియుఁ దదనంతర మాయమ యీయాలయముఁ గట్టించి మధ్యభాగంబునం దెత్తైన పానవట్టముపైఁ బ్రతిష్ఠింపింపఁ దెల్లవారువఱకు నొకమూల గర్తంబునం దుండెననియు నయ్యది యెవరియకృత్యమో యను భ్రమం గ్రమ్మఱ యథాస్థితిం బొనరింప నారాత్రియు నట్లే యయ్యెననియు నంత నది తదభీష్టమని యెఱింగి యట్లే యుంచిరనియుఁ గింవదంతి. ఔరంగజేబు తొల్లి ఢిల్లీపాదుషాయగు. అతఁడే యిట్టి దురాగతమునకుఁ దలఁపడినవాఁడు. తలపడి తత్ప్రాక్తనాలయమును మసీదుగనే మార్చినా శైవ లింగము వెడలిపోయినను దక్కటిధర్మస్థానములఁ దా తద్దానవుండు త్యజింపఁడయ్యె. అయ్యెడ నందిని జేయఁబోఁ గొంద ఱది చేతనంబని చేతులొగ్గిరఁట దినిపింపుఁడని గడ్డి తెప్పించి వేయించుటయు నది దాని విడిచెనఁట. అట్టిమహానంది మసీద తనాలయంబున కభిముఖంబుగా నలర ఆవాపియమృతంబు లాచమించిన జ్ఞానని రించుచుందురు. అచట నొకందు గ

యర్పించినవానికే యది యిచ్చుచుందును గాని యందఱికిని నలభ్యము. అది వాపీశబ్దవాచ్యమేకాని ప్రకృతము కూపంబుగనే కన్పట్టెడు. అందలి యుదకంబులు కొన్ని కుంభంబుల నింపి యాత్రికుల కిచ్చుచు మూసియే యుంచుదురు. యాత్రికు లాసంఛన్నకూపంబుపైఁ గూడఁ బుష్పాదులుంచిపూజించిపోవుదురు. అదియే ముక్తిమండపము. అందే యొకపార్శ్వంబున నీజ్ఞానవాపి కనుపట్టెడిని. ముక్తిమండపమున జపతపస్స్వాధ్యాయపూజాపారాయణాదు లెవ్వి యొనరించినను ననంతఫలదములని యనేకు లందుఁగూర్చుండి యట్లాచరింతురు. అందేకాదు. విశ్వనాథుగర్భాలయము చుట్టును నట్లే కూర్చుండి నమకము చమకము పురుషసూక్తము మొదలైనవి చెప్పుచుండుటయే కాక పారాయణములును గావించుచుందురు. ఇఁక నన్నపూర్ణాలయమందైన నడుగవలసియేయుండదు. అయ్యాలయమును విశ్వేశ్వరాలయము వెంటనే విరాజిల్లెడిని. చుట్టును సూర్యాది సుపర్వుల గుర్వర్చలు కొమరారెడిని. అందొక పార్శ్వముయావత్తు ననవరతము నభీష్టమైన యాహారంబులు మెసవుచు నత్యంతముబలిసియుండెడి యావులచే నలంకృతమై యాత్రికులచే నతిభక్తి నాలోకింపఁబడుచుండును. ఒక్క యచటియావులే బలిష్ఠములనఁజెల్లదు. కాశీపురింగలవన్నియు నట్లే యుండెడిని. ఆలయములలో యాత్రికులచే దేవతాలింగంబుల కర్పింపఁబడిన ఫలపుష్పబిల్వదళాదుల భక్షించుచు నతిసంబాధంబునం దభయంబుమై నవ్వియు నటనముసేయుచుండును. వీథులందు విక్రయార్థముంపఁబడిన [illegible] పశుభక్ష్యపదార్థంబు లన్నియు బలిమిమై [illegible]ఁడును. వేయేల యాత్రికహస్తస్థములగు [illegible]ఁడిసిపడసి కుడుచుచుండును. అయినను [illegible] దైవతంబులుగా భావించుచుందురు. [illegible]లోని యిరుపార్శ్వంబులలోఁ దాద్ద్మ [illegible]చే నొకటియు నాక్రాంతమై యల [illegible]ర్ధ్వపుండ్రాదులం గర మలంకృతులై [illegible]ఁ గూర్చుండి ఫలపుష్పాది బలిసామగ్రి

చుట్టుం బెట్టుకొని దేవతార్చలనర్చించుచును మంత్రముల జపించుచును స్తుతిపాఠంబులు గావించుచును బురాణంబులు ప్రవచించుచును నన్నపూర్ణాలయైక పార్శ్వమందుండు నాభగవద్భక్తుల నాసాధువుల నాతపస్వుల దరిసించునపుడు గలిగిన యానందము నెంత వివరించి వ్రాసియుఁ జదువరులకు సహస్రాంశముగూడ దృష్టిగలిగింపఁజాలనని కలము నవలకు నడపుచున్నవాఁడను. అన్నపూర్ణాదేవి యంఘ్రిపద్మంబులకుఁగూడ యాత్రికు లభిషేకించి యర్చించుచుందురు. కాని యందుల కవకాశము పూర్వాహ్ణమంద. అదియు నదృష్టవశంబున సంబాధము లేకుండిననే. అన్ని వేళలయందును నాగర్భాలయద్వారమం దాసీనుఁడై యర్చకుఁడొకఁ డందఱికిం దీర్థప్రసాదము లిచ్చుచుండును. తద్దేవికిఁ దద్దయు భక్తి వలగొనివచ్చి దండవత్ప్రణామంబులాచరించుచును స్తుతిపాఠంబులుసల్పుచును గొందఱు పరవశులై పడియుందురు. కానిగుడ్డల గూడకట్టుగట్టి బంగరురంగుగల యంగంబులనిండ భస్మంబుఁబూసి యుదకపూరితకమండలువు లొద్దఁబెట్టుకొని పాలాశదండంబులు పట్టుకొని పాలుగారెడి ముఖపద్మంబులం బ్రకాశించు పది పదియైదేండ్ల బ్రహ్మచారులు కొంతమంది యయ్యన్నపూర్ణ కెదురుగానుండు మండపంబునం దప్పుడప్పుడు వచ్చికూర్చుండి స్వాధ్యాయాధ్యయనంబు జరుపుచుందురు. యాత్రికు లాక్షేత్రంబు విడిచివెడలునాఁ డయ్యన్నపూర్ణ కష్టోత్తరశతప్రదక్షిణంబు లాచరింతురు. అది పంచ క్రోశయాత్రకుఁ బ్రతినిధి. శక్తులైనవారు పంచక్రోశయాత్రయే కావింతురు. పంచక్రోశయాత్రయన నెటుచూచినను [illegible] క్రోశముల [illegible]
కాశీక్షేత్రమునకుఁ బ్రదక్షిణించుట. అదిచేసి[illegible]
యఖిలదేవతాలింగంబుల నర్చించినవార[illegible]
మించుచు నాలుగైదు లిరువదిక్రోసులుఁ
దినములు పట్టుటచే నలసులు గానివా
పూర్ణకే యష్టోత్తరశతప్రదక్షిణంబు లో
పూర్ణ విరాడ్విగ్రహముగాక హైరణ్య
ధారెడిని, కాని యది యన్ని వేళల నగు

పలికిఁ దీయుచుందురు. అందునఁ గొందఱిచే నది యదృష్టమే యయ్యె డిని. ఆదేవి యన్నపూర్ణాఖ్యనేకాక విశాలాక్షియని వేఱుగాఁగూడ విలసిలెడిని. కాశీవిశాలాక్షియని దేశదేశ ప్రసిద్ధిగన్న దీయర్చయే. ఈ విగ్రహము నెకత్ర సంస్థాపితమై యెల్లప్పుడుఁ బూజింపఁబడుచు నెంతయు వంతుకెక్కియున్నను నన్నపూర్ణకున్నంత యత్యంతవైభవమును ననుక్షణమును యాత్రికు లర్చించుచుండుటయు నగుపడదు. అన్నపూర్ణాహ్వాయము వేదవ్యాసున కమృతాన్నమిడిన హేతువున వచ్చియుండవచ్చును. అట్టి యన్నపూర్ణపేర నన్నసత్రముగూడ నొకడలరారెడిని. అందు ముం దెందఱికేని యన్నమిడుచుండిరఁట. యాత్రికులైన యవనీసురు లట నొకదినం బశించియే యరుగుచుండిరఁట. ప్రకృత మంతమంది కన్నప్రదానము నగుట లేదు. యాత్రికు లానియమమును బాటించుట లేదు. అర్హులైన యతిబ్రహ్మచారులే యట భుజించుచుందురు. ఇప్పటికి నిత్యయాత్రకుఁ జెప్పిన "విశ్వేశ్వరమాధవం ఢుండి" మనుశ్లోకములోని విశ్వనాథ ఢుండి వినాయకాన్నపూర్ణలే విశదీకృతులు. శ్లోకము గుదురుటకున్నవరుస యటులున్నను బోకకుఁ గుదురుటకున్నవరుస మఱియొకటి. అది ఢుండి విశ్వేశ్వర కాశీ కాలభైరవ దండపాణి గుహా గంగా మాధవ మణికర్ణికా విశాలాక్షులు. ఢుండివిశ్వేశ్వరాన్నపూర్ణలు ముగ్గురును దగ్గఱదగ్గఱగా నుండుటచే ఢుండివిశ్వేశ్వరుల దర్శించినప్పుడే యన్నపూర్ణదర్శనము నాచరింపఁబడినను నిత్యయాత్రయను దానిలో మాత్రము విశాలాక్షీదర్శనమే

నా [illegible] న్నపూర్ణదర్శనము కాదు. అందు మొదట ఢుండిని

[illegible] ంచి క్రమముగాఁ గాశీదర్శనమునకుఁ గడంగ

[illegible] పురి కాదు. అదేమైన నద్దానిదర్శన మట

[illegible] భ్యమేకాని యామె గ్రామదేవత. ఆపె

నఁ బట్టణమధ్యస్థయై భాసిలుచుండును.

లభైరవుఁడే గాశీపుర పరిపాలకుఁడు.

[illegible] కుఁడు కాలభైరవుఁడేకాని కాలుండు

[illegible] సఘట్టంబులకో కాశీ కంతటికో కలరీతి

దెలుపఁజాలను. ఈగాథకు దిగిన నిపుడు తేలదు. ఇప్పటికే యెంతయో యైనది వ్యాసము. పలువురనుకొనువిషయమే యిట విలిఖితము.

పరమేశ్వరుఁడు విరివియైన యాయురారోగ్యములిచ్చి యాపదలు తెచ్చిపెట్టక యాత్మకుహాయినిగలిగించుచు నభినవసరస్వతిని మఱికొంతకాలము సాఁగనిచ్చిన నందే యాంధ్రీకరించి వచనరూపంబునఁ బ్రచురింపఁబడఁబోయెడి కాశీఖండమే కలవిధమును దెలుపఁగలదు. కాలభైరవవిగ్రహము కమనీయమై కడుఁబొడవుగం గనఁబడియెడు. అతనికిని గర్భాలయమును ముందఱ మండపమును జుట్టుం బ్రాకారమును బ్రాకారమానుకొని లోపలిభాగమునఁ బంచయును బరంగెడిని. పంచటరుగులపైఁ బలువురు (బ్రాహ్మణులో పరులో) భైరవసూత్రములమ్ముచుం బరివేష్టించియుందురు. యాత్రికు లాభైరవు నర్చించి దారముల బేరముఁజేసి తలకు నూఱు నిన్నూఱు మున్నూరు తీసికొందురు. అవి కంఠములకుఁ గట్టుకొనునవి కొన్నియును గరముల ధరించునవి కొన్నియును. ధరకుగొన్న దారములే కాక దక్షిణలిచ్చి కూడ గళములందును గరములందును మఱికొన్ని కట్టించుకొందురు. కట్టించుకొనుటయే కాదు. కలకంఠపక్షుంబులఁ గట్టిన కట్టలచే వీపుల పయిం గొట్టించుకొందురు. కొట్టుఁడని క్రయికులు విక్రయికుల వేడరు కాని యక్కడి కట్టుబొట్లనుబట్టి తిరుపతిలోఁ జెప్పునఁగొట్టినట్టు కట్టిన వెంటనే కొట్టుట విధియైయున్నది. నడుమునొప్పులచే నడవలేక యిడుములువడు నాకుఁ దత్ప్రహరణములు తద్దయు సుఖముగలిగించెను.
తరువాత దండపాణిదండకుఁబోయి దండమర్పించితి [illegible]
దండధరుఁడు కాడు. దండముదాల్చిన దండధరు
యుండునుగాని దండధరునివలె నుండదు. ఈ
గుహాయున గుహాయే. గుత్తికొండబిలము
కాని దానిచుట్టును గావలసినంతప్రాకా
దఱో తపస్వులు, సాధువులు, బైరాగు
కాని యరక్షితముకాదు. దానికిని దల
దనరుచుండును. దానిలోనికిఁబోవుటకును

వీసమైనా కానుకపెట్టి యందుఁబ్రవేశింపఁ గనఁబడునది మతేమియు లేదు. గాఢాంధకారబంధురము. జ్యోతిస్సాహాయ్యమునఁ జొచ్చి చూతమన్న మహాసర్ప మటనున్నదని గుహారక్షకులు కోపగింతురు. అప్పటికిం గొందఱు కొంతదూరము పోయియే వత్తురు. నిత్యయాత్రిలో నీగుహ దర్శనీయయగుటకు హేతు వగుపడదు. తాపసులుండుస్థాన మని దర్శనీయమై యుండఁబోలు. మును దందుఁ దాపసులుండి దర్శన మిచ్చుచుండిరో. దక్షిణలుపెట్టుఁడని ధర్షించుటతప్పఁ దత్తత్పూర్వోత్తర ములు దత్తత్స్థలార్చకులు తమరు చెప్పరు. అడిగితెలిసికొనుట కా భాష మనకు రాదు.

తదనంతరము గంగ. గంగయన గంగానదికాదు. ఒకమహా పుష్కరిణి. అది గంగ యాత్రేక్షత్రమునకు వచ్చుటకుఁ బూర్వము తత్ప్రతినిధియఁట. ప్రవహజ్జలముకాకునికిని బంపులచే నింపఁబడిన పట్టణపుఁ బ్రజలు ప్రత్యహమును వాడుకొనమిని బసరుపట్టి తజ్జలము మజ్జనాద్యర్హముగాక మార్జనాచమనములకే యర్హమైయుండును. తాదృగ్జలకృత మార్జనాచమనములచేతనే ప్రజలు పవిత్రింమన్యులగు చుందురు. ఆదట మాధవుఁడు తద్దేవాలయముం గడుఁబెద్దది. బిందు మాధవుం డందు రాధారుక్మిణ్యాది పత్నులతోడను గోపికలతోడను గూడి వేడుకసేయుచుండును. అందును నెందఱో తపస్వులుందురు. అట్టిమాధవు నర్చించి మణికర్ణికకు మరలవలయును. మణికర్ణికా

మాహాత్మ్యము ... పూర్వమేకాని మఱియొకటి మఱచితి. కాశీక్షేత్ర ... ...ఘుట్టమే మసనపునేల. ఈపురి నెచ్చటెచ్చ ...ట్టమునసే తగులఁబెట్టుట. గంటవిరామము ...ఘుండును. ఒక్కచోటనేకాక పీనుఁగులు ...క్కచోటులం బేర్చుచుందురు. కడకుఁ ...ద్రోసివైచి కడమశవములఁ గాడులపై ...బాగ వెళ్ళుచునేయుండును. మంట ...ం దామంట నాలోకించి యత్యంత ...ర్ణికాఘట్టమని యనుకొనుచుందురు. అట్టి

యవిచ్ఛిన్నమైన శ్మశానముగలది యగుటనే యాక్షేత్రము మహా శ్మశానమన విహితమయ్యెను. శ్మశానవాసియగు శంకరునితో సర్వదా సహితమయ్యెను. అంతగాకున్నఁ గొంతమైనను హరిశ్చంద్ర ఘట్టమునఁగూడ నవ్విధం బగుపడియెడు. తొల్లి హరిశ్చంద్రమహారాజు కాటికాఁపరియైనది యటనేయఁట. హరిశ్చంద్ర మంచయని యందొక్క యత్యున్నతమండపం బగుపడుతురు. అందును నొకలింగం బెసంగెడిని. అందేమి యిందేమి! ఆక్షేత్రము నదీతీరంబునను బురమధ్యంబునను బురబాహ్యంబునను మిద్దెలను మేడలను గోడలకు సందులను గొందులను గాలుపెట్ట నెడములేకుండ శివలింగమయంబై చెన్నొందెడి. అందు బ్రహ్మర్షులచేతను రాజర్షులచేతను బ్రతిష్ఠితములై పురాణప్రసిద్ధిగన్నవే బహుసంఖ్యాతములు. భాగ్యవంతులగు పాక్కృతులు ప్రతిష్ఠించినవియుం గొన్ని యున్నయవి.

నిత్యయాత్రాపరులు మణికను దరిసించి వెంటనే విశాలాక్షిని విలోకింతురు. అమ్మహాశక్తియు నతివైభవసమేతయ. ఆ నిత్యయాత్ర యావిశాలాక్షీసందర్శనముతో నంతమగును. ఇదియే నిత్యయాత్ర. ప్రొద్దుట మొదలుపెట్టిన మధ్యాహ్నమునకుఁగాని యాయాత్ర ముగియదు. మూఁడు క్రోసుల నడకతప్పదు. అట్టియాత్ర మేమును మధ్యాహ్నములోపల ముగించుకొని మూఁడుజాములకుఁ గాడిబాయిని వనదుర్గను గనుగొనఁజనితిమి. ఈయిరువ్వురును నెక్కడనో పీటిచిగురుస వెలయుచున్నవారు. వనదుర్గ యొక మహాశక్తి. హారోత్తర
లెట్టివో యస్మ దవిదితములు. కాడిబాం
గాఁబోలుఁ గ్రొలుచున్నది. ఆపె నవ
కాదఁట. విశ్వనాథున కప్పగారఁట. ఆ
మితిమీఱిన యాచారమున కనుజుఁ
వాటినుండుపొమ్మని శపించెనఁట. మ
వాఁడై యంత్యజుల యిండ్లకడనున్న
మవశ్యకర్తవ్యమనియు నవల నరుగ
యాత్ర యఫలమగుననియు నాజ్ఞాపించెను.

దతిప్రీతియఁట. హిందీభాషను గాడియన గవ్వయగుటఁ గాడీ బాయినా వాడఁబడెనఁట. అందువలన గవ్వలతోడనే యాము నర్చింతురు. తత్ప్రాంతమునఁ గానీకిఁ గావలసినన్ని గవ్వలు దొరకును. ఒక గవ్వలే యననేల. ఆపట్టణమున నెచట నేదిగావలెనో యచట నది సిద్ధము. ఏదేవాలయమునొద్దఁ జూచినను బూలు పత్రి పండ్లు పాలు మున్నగు పూజోపకరణములు సమృద్ధము. ఒక్క కానీయిచ్చిన నిన్ని పూలు; ఇంతపత్రి. ఎచటఁజూచినను శివలింగములే, యెచటఁజూచినను దేవతాశిలలే యైనందుల నెచటఁజూచినను ఫలపుష్పాదులు గలిగియుండు తత్కాశీపట్టణమున రిక్తహస్తములతోడి దేవతాదర్శనము భక్తుఁడుగానివానికిని బ్రాప్తింపదు. ఒక తాత్కాలిక పూజోపకరణములే యననేల. పరమార్థసాధనములగు బహుద్రవ్యములకును నప్పట్టణము పుట్టినిల్లు. అన్నపూర్ణ చెంబులు గంగచెంబులు కమండలులు నుద్ధరిణలు పూలపాత్రలు కుందులు గంటలు శంఖములు విభూతి డబ్బీలు కుంకుమబరిణలు గంధపుగిన్నెలు గౌరమ్మపెట్టెలు మండపములు దర్భాసనములు చిత్రాసనములు ధావళీలు పట్టుబట్టలు శాలులు రుద్రాక్షలు తులసిపూసలు తామరపూసలు స్ఫటికములు లింగములు పానవట్టములు పంచాయతనములు నర్మదబాణములు సాలగ్రామములు నాదిత్యములు నంబికలు గణనాథములు నుత్తరజందెములు దీపపు సెమ్మెలు మున్నగు నెన్నియో యన్నగరంబునం దున్నయవి. ఎన్ని యనివ్రాయుదు. ఎట్లుజ్ఞాపకముండును. ఇంతది యంతది యిట్టిది యట్టిదై యొక్కొక్కవస్తువే యెన్నోరకములఁ జెన్నువహించెడిని. ఇట్లనిన

వస్తువు ... దు లేవనికాదు. అదియంతయు బనారసి

...కెలనిగా ... నారసిపట్టుబట్టలనియు నేమోయనియు

...ంచు నెల్లరు నెఱింగినవిషయమగుట

...వ్యసముదయమంతయుఁ దఱచు తీర్థ

బోవు త్రోవబాజారులలోనే తా

...పముననే కాశీవిశ్వనాథు గుడి.

...లయమువఱకుఁగల మార్గమునను

దత్ప్రాంత ప్రాక్పశ్చిమములయందే క్షేత్రపురోహితుల మిద్దెలు మేడలు. అందే యాత్రికులందఱును విడియుట. అందువలన హను మద్ఘట్టము మొదలుకొని యన్నపూర్ణావిశ్వనాథాలయములకరుగు సమార్గ మెల్లప్పుడును నిసుము వైచిన రాలకుండ జనము నడుచుచునే యుండును. ఆవీథులలోనే యంగడులన్నియు నుండుట. అవియే మఱింత సమ్మర్దమునకు మూలము. ఈపట్టణమునఁ బౌరమార్థికములును దదితరములును నగు ననేక మహామూల్యాపూర్వవస్తువుల విక్రయించెడి యంగళ్లే కలవుకాని హైదరాబాదాపట్టణమునంబోలె నేవీథిని జూచినను గల్లుదుకాణములు గటికదుకాణములు మాత్రము కనఁబడవు. హైదరాబాదా పట్టణమే కాదు. తద్రాష్ట్రమే యట్టిది. ఏకొటికఁజూచినను గటికదుకాణములే. ఏపల్లెఁజూచినను గల్లుదుకాణములే. పల్లెలేయననేల. త్రోవలు దోడ్లుసహితము సురాభాండపరిపూర్ణములును దుర్గంధభూయిష్ఠములును నయియే యగుపడియెడు. తత్రత్యశూద్రాదులకేకాదు బ్రాహ్మణులలోఁగూడఁ గొన్నిమతములవారి కదిలేకుండ నహస్సువెళ్ళనేవెళ్ళదు. అంతకుందక్కువజాతులవా రర్భకుల కుగ్గుపాలతోనే యలవాటుచేయుదురు. అగుఁగాక. ఈయప్రస్తుతప్రసంగము మనకేల. అప్రస్తుతమైనను మఱియొకటి స్మృతికిఁదగిలెడి. అదియేమిటన - కాశీపురిని దేశదేశస్థులుం దీసికొనఁదగిన తీరుతీరుపదార్థములచేఁ బూరితములైన యిన్నియంగడు లున్నవికాని మన చెన్నపట్టనమునందునను దద్రాజ్యమందలి ప్రతినగరమునను వేవే ... ప్రతిగ్రామమునను నున్నటులఁ గాపీహోటల్సుమాత్రము కనఁబడవు. అవ్వేకాద సోడాషాపులును జూపట్టవు. అటుచి చచ్చి ... బరిఫి ... పడునుగాని యిడ్డెనయు నుపమాయు ... ఁబడవు.

వీథులలో వెలకుదొరకక పోనిండు.
ప్రసాదము దొరకవలసినదేకాని దే-
పులిహోరయు దధ్యోదనమును జకె
తద్భాగ్యమంతయు దక్షిణదేశపు
తటస్థింపదు. అట్టి యభక్ష్యభక్షణావ

ాషింపవలసినదేకాని యచటివారి కవి పట్టనే పట్టవు. అందువలననే యట్టియంగడు లౌత్తరీయులచే ననాయత్తములు. అభక్ష్యభక్షణాదుల యందే కాదు. అన్నింటను నత్రిత్య్యులకును దత్రిత్య్యులకును నధిక తారతమ్య మమరియున్నయది. జుట్టు కట్టు బొట్టు దగ్గఱనుండి యన్నియు భిన్నములే. క్రాపింగులకు బంగాళీలే ప్రథములని యని యెదరు. కాని యందును మనవారే యగ్రేసరులు. బంగాళీలను గూడ బనారసిలోఁ బలువురను వీక్షించితిని. గొజ్జెబొచ్చులు బూరెల బొచ్చులు తాటిపంటిపీచులు బళ్ళారికంబళ్ళు బొమ్మజెముడురుప్పలు పంచపాళిదింపులు పంపనపనాసడిప్పలు వలపలిసీమంతములు దాపలి పాపిటలు మాధ్యమికమార్గములు నెదుటివడివ్రేఁత తిరుగుడులు జిగురుగండెలనొక్కులు నంటకత్తిరింపులు కడముంతలు బోరలించిన సానికెలు పెయ్యనాకుళ్లు మొదలైన యీచెట్టతలలు నాకటఁ గన్పట్టి నవికావు. ఎట్టివాఁడేని మట్టమధ్యాహ్నమునకేని మణికర్ణికాఘట్టము ననో మఱియొకటనో మజ్జనమొనరించి మర్తాండున కర్ఘ్యమీయకయు విశ్వేశ్వరుని వీక్షింపకయు నాక్షేత్రమున నన్నముకాదుకదా యంబువులనైనను నోటఁబోసికొనువాఁడు నూటికొక్కఁడైనను నుండఁడనుట స్వభావోక్తి. మగవాండ్రే కాదు. అచటియాడువాండ్రును నాలీల నలరారెడివాండ్రే. ప్రాతస్సాయంసమయంబులం బోయి భాగీరథీ సరిసరము పరికించిన వారితీరు వర్ణనీయమై వర్తిల్లెడిని. చలిచలియని మనము గిలగిల కొట్టుకొందుముకాని తద్దేశపు స్త్రీలకేమి పురుషుల కి. చ ను లేదు, గిలియు లేదు. భానూదయముననే భాగీరథిని షులెల్లరు శిరస్స్నానములు సేయుదురు. పురుషు

డ ర్వమే వర్ణితము.

సేసి చీనాంశుకములుధరించి చిత్రాస సీవించుటయు భావించుటయునే పరి కీసి యారతులిచ్చుచుందురు. సూర్యా ర మంతయుం జుక్కలతోఁ గ్రిక్కిరి త్తరుణుల స్తనముల జాకెట్లు సవరిల్లవు.

గుండీరవికెలు గోచరింపవు. ఏరవికెలు మీారెడినో యెవరీక్షించిరి. పట్టువో వట్టివో యమూల్యంబులగు నతి మృదులాంబరంబు లాపాదమ స్తకం బాచ్ఛాదించుకొని యాయంగన లలరారుదురు కాని యస్మద్దేశీయులవలె నాత్మీయసౌందర్యం బన్యపురుషుల కగుపడనీయరు. అట్లు గానిచో నాయందము నాచందము యౌవనవంతు లవలోకించిన ననంగజాస్త్రింబుల కగ్గమగుట కాటంకముండదు. తుమ్మెదఱెక్కలంబోలు నమ్మృదులశిరోజమ్ములు గండస్థలమ్ముల గంతులుపెట్ట నీరదద్వయావృతుండగు నిండుచందురు నిరసించు నయ్యండజయానల యాననాబ్జంబులు హఠాత్తుగా నవలోకింపఁబడియే యంతంతమాత్రపు టయ్యాగాండ్రయంతరంగంబులనాకర్షించుచుండును. అయ్యహిావేణులయాస్యాద్యతిసుందరావయవముల నాలోకింపవలసినంత యవసరమే యగపడదు. గజగమనములు కట్టుకొన్న యులిపొరలవంటి జలతారు చెఱంగుల తెలిచేలములు కప్పుకొన్న యప్పట్టుపుట్టములు నా సాలులు మెఱుపుతీగెలవలె నెప్పుడో యొకప్పు డింతుక యీక్షింపఁబడు నా బంగరుచాయ మేనులు నాసౌకుమార్యములు నాసౌభాగ్యములే యువకుల నూఁగింపఁజాలెడిని. ఆ స్త్రీకులైన యట్టి యుత్తరీయులచే ననవరతం బతిసంబాధమైయుండు నా యవిముక్తక్షేత్రమున నమరాపగయం దాడుచు నన్నపూర్ణావిశ్వేశ్వరాదుల నారాధించుచు నహస్స్రతక మధివసించుటయు నంతలో నాశ్వయుజబహుళామావాస్య యరుగుదెంచెను.

ఆనాఁడు సూర్యగ్రహణము. ఆగ్రహణమున
యాత్రికు లసంఖ్యాకులు. ఆరెండుమా నములు
ముచే విశ్వేశ్వరసందర్శనమునకే వీల
మయమే. వీధులన్నింటను వెళ్ళ
యుఁగానుండ వెదురుకఱ్ఱలచేఁ గదలక
అడుగడుగునను నారక్షకభటులుండి
రాలయముల కనుపుచును నాచరి
మరలించుచును నత్యంతసౌకర్యము ?

ఆసంబాధమున నవ్విశ్వనాథునాలయమున నయిదారుగురుమనుష్యు లసువుల విడువనే విడిచిరఁట. ఆహా! అవ్వారియదృష్ట మేమనవచ్చును. కాశీమరణమున కాశించియేకదా దేశదేశస్థులుఁ గాశీవాసముం గావించుచుందురు. కాశీమరణము కైవల్యప్రదమైనను నట్టికాలమున కెదురు చూతురు కాని యతిసంబాధంబునం బడి యసువులవిడుచుటకు యత్నింపరుగావున మే మా రెండుమూఁడుదినములును విశ్వేశ్వరదర్శనమునకు వెళ్ళలేకపోతిమి. అమావాస్యనాఁ డయిదుగంటలకు ముం దర్కుఁడా కేతువుచేఁ గబళింపఁబడునని యఖిలజనులును నమరాపగ నాశ్రయించిరి. అఱువదినాలుగుఘట్టములు నరపరిపూరితములై పోయెను. కనులకు బట్ట లడ్డముపెట్టుకొనియు నద్దములుపెట్టుకొనియు గ్రహణము పట్టినదియుఁ బట్టనిదియుఁ గనిపెట్టఁగడఁగిరి. పట్టమొదలుపెట్టుటయుఁ బ్రజలందఱును భాగీరథిం బడిరి. అవగాహనము లాచరించిరి. అలవలు విఱుఁగఁ ద్రొక్కిరి. ఆరక్షకభటుల యాజ్ఞ దాఁటిరి. దాఁటినను దద్రాజభటులు తగురీతి మందలించి తత్సమ్మర్దం బాపఁజూచిరి కాని నిజాముకొత్వాలీలవలె నెత్తులపై మొత్తియెఱుఁగరు. హిందీరాని యితరదేశస్థులైనను నెంతయో మృదూచ్చారణతో నివలకును నవలకును నేగ నియమించిరి. అట్టి యాసురకృత్యము లన్నియు హైదరాబాదా యవన (యమ) భటులకే యర్హములుగాని యన్యుల కనర్హములే.

తురకమాటరాని ధరణీసురుల మఱింత వేధించుటకు మొఱటు ముంఁజకొడుకులైన మొగలై పోలీసులకే తగిపోయినది. అఖిలజను
… ట్లవగాహితులై యాచార్యోపదిష్టంబులగు నాయాయి
…బుల న… కను బితృతర్పణంబులు విడుచుచును నాసా
…హా! అట్టిపట్లఁగదా యాగంగాతీర మవ
…ంతయు నపుడు మూర్తీభవించిన ట్లగు
…ఘట్టములనుండు ప్రజయును నధమపక్ష
…యగుండదు. అంతమందియు నహస్కరున
…టుట యప్రత్యక్షమగు నన్యలోకసుఖం
…ంస్కారమో యని కొట్టుకొను చపలాత్ము

లెంత నిరసించినను జనసామాన్యము స్వధర్మమందేసక్తమైయున్నయది. దీనికిఁ దీర్థక్షేత్రములే తెన్ను. అందువలననే యాత్ర లావశ్యకములని పురాణములు ఘోషించుచుండుట. ఇట్టిశ్రద్ధ యితరత్ర దుర్లభము. మహాజనో యేన గతస్స పంథాః సంఘముచన్న తెన్నుననే జనము చనుచుండును. "సంసర్గజాః పుణ్యగుణా భవంతి. సత్సంగ ఏవ మోక్షః" ఇత్యాదిప్రమాణములచే సత్సహవాసము ముక్తికిఁ బరంపరాసాధనము. అయ్యది తీర్థక్షేత్రములలోఁగాని విశేషించి కలుగనేరదు. తదితరమైన దండిపట్టణమందైనను బరమార్థవిషయమునుగూర్చి యింతజనము కూడదు. తీర్థక్షేత్రముల దేహయాత్రలు చేయుటకు దేశదేశపు ధీమజ్జనులును బ్రేమించుచుందురు. అందుఁ గాశ్యాంతు మరణాన్ముక్తియను కారికంబట్టి కాశీమరణమునకుఁ గడుంగడుఁ గామింతురు. అట్టియభిలాషతోడనే యరుదెంచి యందుండువా రనేకసహస్రములు. తత్ క్షేత్రమందున్నంతమందిదండు లన్యత్ర యగుపడరు. దండులేకాదు. పండితులు బ్రహ్మచారులు భాగవతులు యోగులు విరాగులు పెక్కేల మోక్షాపేక్షులకందఱికి నాక్షేత్రము ముఖ్యనిలయము.

అఖిలభారతవర్షీయబ్రాహ్మణమహాసమ్మేళనమున నహాశ్చతుష్టయమును దీర్ఘశ్రాద్ధాదుల దినత్రయమును జనుటయే తడవుగా దీపావళ్యమావాస్యయు సూర్యగ్రహణమును జోడుగా నరుదెంచుటయు నాజనసమ్మర్దమున నవలకరుగుటకే యశక్యమయ్యెను. ఎది చేయుటకును మదిఁ దోఁపకపోయెను. అనవచ్ఛిన్న(?)గు నాజనుల
కలకలమునను నామందుల కొల్పుడుచప్పుడులన్న జెవులు
వట్టెను. అంతఁ గాలభైరవాష్టకము కావింప... పంచ
బనివినకయే వ్యాసకాశికరిగి వలగొనిరా...
సమకట్టితిని. భైరవప్రీతిగాఁ గాలభైరం
బ్రాహ్మణుల కన్నదానము చేయుదు
బయలువెడలునాఁడును యాత్రచేసి తిరి
బునఁగూడ నల్పుచుందురు. కుటుంబవ
శ్రాద్ధము తీర్చుటకే తిప్పలుపడిన నే

గడంగనైతిని. పంచగంగలకరుగను బ్రాలుమాలితిని. వ్యాసకాశి మీఁదఁగూడ వాంఛతీఱెను. పంచగంగలన నసియువరుణయుగంగయు మణికర్ణికయు మఱియొకటియు. కాశీయాత్రికు లొకనాఁ డీయైదు తీర్థంబుల నాడివచ్చుట యాచారమైయున్నది. వ్యాసకాశియని గంగా నది యవలిగట్టునఁ గాశీపురికి రెండుమైళ్ళదూరమం దున్నది. అచ టను వ్యాసలింగమని యొకటి. కాని కాశీమహారాజు కాపురముండు ప్రాసాదము న్యాయసభ మొదలగు దర్శనీయములు తత్కాలమం దన రారెడిని. అవిమూచుటకే యచటికరుగుట. ప్రథమకళత్రసహితంబుగం బనివిని యీక్షేత్రమున నిరువదియేడుదినములుండి యెనిమిదేండ్ల నాఁడేయివియన్నియు నీక్షించియున్న నేను బనితొందరలచేఁ బయన మైతిని. గ్రహణస్నానములుచేసి క్రమక్రమముగాఁ దమతమనిలయ ములకుఁ దత్తద్దేశీయులు నిత్తె యెంతమంది నడవఁబోడఁగుటయు నన్న పూర్ణావిశ్వేశ్వరాలయముల కతిప్రయాసపై నరిగి, యటునుండియో యిటునుండియో యిన్ని యమృతంబు లాలింగంబునం బోసి గుంటూరు నుండి వచ్చునాఁడు మామకీనాభిషేకమనికూడ మఱియొక యుద్ధరణి యుదకము విశ్వనాథుపై వేసిరమ్మని వేడుకొనిన భువనగిరి బుచ్చిపర దేశిసోమయాజులుగారికిని నందే భాగమొసంగి యదియే యభిషేక మని యాత్మను సంతృప్తిపఱచుకొని యన్నపూర్ణను నట్లే యర్చించి వెండియు వీరిదర్శనము సేయుదునో లేదోయని చింతించుచు విడువ లేక విడువలేక కడుఁగష్టంబుతోఁ గాశీపురినుండి కదలివచ్చితిని. ప్రయాగకుం ౭జతెంచితిని. త్రివేణిం దీర్థమాడితిని. తీర్థవిధిం దీర్చి

గంగోదకంబులఁ గలశములు నింపితిని. పురోహితుం బూజిం

చిలోపలికిఁ గూడఁ బోయితిని. గుహాయంతయుం గ్రుమ్మరి

ంటిని. తాపసుల దరిసించితిని. దక్షిణ

మున గంగయు యమునయుఁ గలయును.

స్వతియు సంగమించెనఁట. అట్టి గంగా

మునకే త్రివేణియని యభిధానము. అం

మత్యంతఫలదము. అసామాన్యము.

పూర్వోక్తపుణ్యస్థలములన్నియుఁ బురాణప్రసిద్ధములుకాని యది యాగమోక్తము. శ్రు॥ సితాసితే సరితౌ యత్రసంగతే...ఆనదీ త్రియసంగమస్థానమందలి యసుత్యాగమున నభీష్టసిద్ధియగుటయేకాక యాత్మహత్యాదోషముగూడ నాపాదింపదని యార్యు లనుచుందురు. అచట నహరహమును ననేకసహస్రప్రజలే యవగాహనముసేయు చుందురు. పర్వకాలములఁ బ్రయాగ పట్టనే పట్టదు. మకరమాసము నను గుంభమేళనముననను బాలోన్మత్తపిశాచప్రాయులై పర్వతారణ్య ములం బర్యటించు పరమసాధువులు పరశ్శతసహస్రములుగా నరు దెంతురు.

ఆగంగాయమునాసరస్వతీసంగమమున గంగాపుత్రులు కావ లసినంతమంది కనిపెట్టుకొనియుందురు. సేనాసన్నివేశంబునం బోలెఁ జెండాలు వేసియుంచుదురు. ఒక్కొక్కరి కొక్కొక్కజెండా-అట్టి వనేకశతములు. వారియాజ్ఞలేకుండ నేరును బ్రథమ మందుఁ బదము వెట్టుటకు భయపడుదురు. తలకు రూపాయిపావలా దక్షిణ పెట్టక తప్పదు. ధార్ష్ట్య మెక్కువ. అయిన నయినదికాని మణికర్ణికలోవలె మఱియొకపావలా పెట్టింపక యంబష్ఠునకుఁగూడ నందులోదే చెందిం చుదురు. ఆ గంగాయమునల కానుకొని యక్బరుపాదుషాచేఁ గట్టింపఁ బడిన యత్యున్నతంబగు కోటయొకటి కొమరారెడిని. అందులోనే గుహాయు దానసే వటవృక్షమును దాపసుల ప్రతికృతులును. ఆగుహ కొండగుహకాదు. భూమిలోపలికిఁ ద్రవ్వి యనేకదేవాలయములతో డను శిలాప్రతిమలతోడను జిత్రితంబై కడుమనోహరంబుగ గ పట్టెడు. ఆశిలావిగ్రహంబులు చేతులచేఁ [illegible] బడినవి బడవు. ఫోటోదించినట్టే పొడకట్టెడు. [illegible] ప్రాత్రముగాని యలంతిగాదు. అందలి వ[illegible] వటవృక్షమునకును గలదఁట యేమోసం యటనలరార నక్బరుచక్రవర్తి నఱకించి బెట్టించినట్లును జెట్టు మరలఁ బెరిఁగి యేది[illegible]

కూలఁద్రోయఁజొచ్చినట్లును నపుడు కొందఱిది మహనీయమైన మఱ్ఱి యని మనవిచేయ నాకాలువిడిచి యవలనే యాప్రాకార మమరిపించి నట్లును పెద్దమనుష్యులు పేర్కొందురు. ప్రకృత మావటవృక్షము ఖండితశాఖమయియే కనుపట్టుచుఁ బూజింపఁబడుచుండును. అప చారముచేసిన యగ్బరు ఖండితశాఖమైన మొండితరు వీఁకనైనను గుప్తమై యుండుఁగాకయని గుహ యమరిపించెఁగాఁబోలు. ప్రకృత మాకోటయంతయుఁ బ్రభుత్వమువారిచేఁ బరిరక్షింపఁబడుచుఁ జెక్కు-చెదఱక చెలంగుచున్నయది.

ఆయావరణమునం దనేకహర్మ్యంబులు నలరారెడిని. అయ్యవి యున్నతోద్యోగుల కావాసమ్ములయియుండఁబోలును. ఆవరణముననో యవలనో కాని యాంగ్లేయుల సైన్యముగూడ నలరుచుండునఁట. అదియే యలహాబాదాపట్టణము. అచ్చటనే హైకోర్టు. తత్పట్టణమందే థారాగంజియని కొంతభాగము. తీర్థపురోహితులు గంగాపుత్రులు మున్నగు తైర్థికులకే తఱచు ధామమైయుండును. అందింకను యాత్రికు లవలోకింపఁదగినయనేకాయతనములు హవణించునఁటగాని యవియన్నియు నారయుట కవకాశము చిక్కదు. వాసుకిని వలగొంటిమి. భరద్వాజాశ్రమము పరికించితిమి. వాసుకియన వ్యాళాధిపుఁడు. తదాకృతి తద్ద పెద్దయై తత్క్షేత్రమునం దనరారెడిని. దాని దర్శించి పదఁపడి భరద్వాజాశ్రమమునకుఁ బనివినితిమి. థారాగంజునకును దానికిని దగ్గఱదగ్గఱ మూఁడుమైళ్లు. అలహాబాదాపట్టణమున కది యంత్యగముగా నగుపడియెను. అచటను గొన్ని లింగములును గొన్ని దేవతా [illegible] గుహయొకటియు రహిమించెడు. గుహలోనే భరద్వాజ [illegible]. భరద్వాజమహర్షి భరతునకు విందు [illegible] బనికివచ్చుటకుఁగాఁ బణ్యాంగనలఁగూడఁ [illegible] రామాయణమున వర్ణితము. తత్పరంపర [illegible] గుచున్నదఁట. పూర్వోక్త భరద్వాజాది [illegible] రులఁట. అయ్యాశ్రమమం దడుగువెట్టు [illegible] లభిముఖంబుగా నరుదెంచి యాత్రికుల

నాలయంబులకుఁగొంపోవుదురు. తత్తద్దేవతాశిలల దర్శనము చేయింతురు. వానిపూర్వోత్తరముల వచియింతురు. పురుషుల మనములు కరఁగింతురు. చెయివట్టి గుహాలోపలికి గుంజుదురు. అచటివిశేషముల నగపఱతురు. తరువాత దక్షిణలిమ్మని ధర్షింతురు. ఇచ్చినదక్షిణల కిష్టపడక యెంతయుం బీడింతురు. కడ కాకామినులఁ గనుమొరఁగి వచ్చుట కష్టమగును.

ఇదియంతయు నెట్లో నిర్వర్తించుకొని యేమును నిండ్లకుఁ జేరితిమి. అంతనయోధ్య కరుగఁదలఁచిన యా రామకృష్ణయ్యగారిని వదలిపెట్టి యాత్మమాత్రసహాయుండనై హైదరాబాదాకుఁ బయనమైతిని. స్వదేశమునుండి వచ్చుటలో సహవాసియైన శంకరమంచి లక్ష్మీనారాయణశాస్త్రి చయ్యనులవారి సత్పుత్రులతోఁగూడఁ వారాణసినుండియే వేఱుగా వెడలిపోవుటచే నొక్కండన యోదనమును నొనరకుండఁగనే చననుండుటయు మల్లాదిసోమిదమ్మ మాకిరుపురకును నాకాశిలో నన్నపూర్ణ విధంబున నాపదిదినములుం బెట్టిన యన్నముకాక యన్నాఁడును భిన్నపాకమేని చేసి పెనిమిటికన్న ముఁద పెట్టి పంప ధూమశకట మధిష్ఠించి యామెపెట్టినయన్నముతోనే హైదరాబాదాసమీపస్థమగు యాడవరమున వచ్చి పడితిని. ఆప్రాంతముల రావలసిన యభినవసరస్వతిచందా వసూళ్ళ కారంభించితిని.

అఖిలభారతవర్షీయ బ్రాహ్మణమహాసమ్మేళ

ఈమహాసమ్మేళన మాశ్వయుజ దశులయం దగుటకుముందు విచారణసభ సప్తమిపర్యంతము సల్పఁబడెను. అందు దేశసంఖ్యావంతులును వాౖసిఫంపిన

బడెను. అహోస్స ప్తకము నయిన యీసభయందును నయిదాఱు వందలమంది కోవిదులు కూడుచు వచ్చిరి. ధర్మాచార్యులును దయ చేయుచుండిరి. అట్లు చర్చించి చర్చించి యఖిలశ్రుతిస్మృతి పురాణ ములకును నాచారవ్యవహారములకును నవిరుద్ధమగు నభిప్రాయమును దీసికొనుట కభిలషించి యయ్యధికార మందఱిపైఁ బెట్టుకొనక పెద్ద మనుష్యులమీఁదను బీఠాచార్యులమీఁదనే పెట్టిరి. అట్టిపెద్దమను ష్యుల పేరు లా నిర్ణయములఁ బ్రచురించునప్పుడే భవిష్యన్మాస పత్రికం బ్రకటింపఁబడఁగలవు. నిర్ణయములే కాక ప్రశ్నములకుఁ బండితులు వ్రాసిపంపిన ప్రత్యుత్తరములలోని ఫలితాంశములును వారి వారిపేరులును వలనుపడినంతవఱకుఁ దెలియఁజేయుదుము. అట్టి ఫలి తాంశము లాఱుభాగములుగాఁ జేసి యా సభాకార్యదర్శు లాఱు పుస్తకములు నమరలిపిలో నచ్చుగూర్పించి యవ్విచారణసభయందే పండితులకందఱకుం బంచిపెట్టిరి. సభాకార్యప్రకటనములలో స్పష్ట ముగా నుండనిహేతువున నా విచారణసభ కస్మదాదుల మనేకుల మరిగియుండము. కాని యది మహాశాస్త్రచర్చాపూర్వకముగా మంచిగా నడచినదనిమాత్రము మల్లాది రామకృష్ణ విద్వచ్ఛయనుల వారును మఱికొందఱుమతిమంతులును మాకుఁజెప్పిరి. వారు వచ్చి యించుటయే కాక ధర్మపీఠగురువులు తదవలోకనజనిత స్వానందమును దద్దయుం బ్రకటించియున్నవారు. తాదృగానందమే తగు పీఠికగాఁ గల తన్నిర్ణయము లీపత్రికయందే క్రిందఁ జూడఁగలరు. విచారణసభకు చ్చేసిన విద్వాంసులకును మహాసమ్మేళనమునకుఁ జనుదెంచిన మనీ నందఱకు ననంతకృష్ణశాస్త్రిగా రన్నప్రదానమొనరించి చిరి.

ట్టమందలి శుకదేవమఠమునం దందఱికిని నన్న కాని యాహితాగ్నులయియు యాత్రికృత్యములు కొనవలసినవారగుటను ననేకమనీషు లాత్మాను పురోహితుల యిండ్లలోనే దిగియుండిరి. అయినను జనపదార్థము లన్నియుఁ బంపుచు వచ్చిరి. భోజన

పదార్థములే కాదు. మఱియొకరిసంగతి మాకుఁ దెలియదుకాని మల్లాది రామకృష్ణచయనులవారు తెచ్చుకొన్న పరిచారకునకుఁగూడ రాకపోకలఖర్చులు భరించిరి. అందులకుఁగా నఖిలభారతవర్షీయ బ్రాహ్మణమహాసమ్మేళనకార్యదర్శిగారగు ననంతకృష్ణశాస్త్రిగారు వలసినన్ని చందాలే వసూలుచేసిరఁట. ఏడుదినములును నీవిధంబున విచారణసభ విఘ్నరహితంబుగా నెఱపించి యెనిమిదవనాఁడు (అష్టమిని) వేదపురుషు నూరేగింపుమొదలైన విశేషముల నెఱవేర్చిరి. తన్మహాసభ దశాశ్వమేధఘట్టమందు మహావరణసహితమై మధ్య ప్రదేశమున మందిరాదులు లేకయు నిమ్నోన్నతము గాకయు నెగ డెడి పదియెకరముల విడిస్థలమునఁ బదియిరువది వేల ప్రజ పట్టఁదగినంత పటకుటీరమునఁ బ్రారంభింపఁబడియెను. అష్టమీతిథింగూడ నారంభ మున నయిదాఱువేల పురుషు లరుదెంచిరి. కరవీరద్వారకాపీఠాధి పతులైన యద్వైతమతాచార్యు లిరువురును విశిష్టాద్వైతి విద్వద్యతీ శ్వరు లిరువురును వల్లభసంప్రదాయపీఠస్థులు ముప్వురును వచ్చిరి. అయ్యాచార్యసప్తక మహరహము నామహాసభ నలంకరించుచునే యుండిరి. వల్లభసంప్రదాయమువారు గుజరాతిజాతి కంతటికిని గురు వులఁట. కోటీశ్వరులగు గుజరాతులే సమ్మేళనమునకుఁ జాలఁ జందాలు సమర్పించినవారు. అట్టి యర్థాధికారుల కాచార్యులగుట నా వల్లభసంప్రదాయస్థు లభితస్సంవ్యాప్త హైరణ్యనీరములును నను స్యూత మృదులపట్టాంబరంబులును ననర్ఘంబులును నత్యున్నతంబు లును నగు నాసనంబులపై నంతేవాసులచే నధిష్ఠింపఁజేయఁబడి తక్కటిధర్మాచార్యులును దత్త దుచితపీఠంబుల దయచే కును వెల్లగొడుగులు వేయఁబడియెను.

వల్లభాచార్యులు వారిశిష్యులచేతను :
వీరవైష్ణవులచేతను నద్వైతగురువులు యతిశతముచేఁ
బడిరి. కాషాయాంబరధారులును గమండ
కర్మందు లెందఱో యురువేణుదండంబు లూర్ధ్వ
నంసపీఠంబుల కానించుకొని యాచార్యుల చుట్టు

యత్యంతవర్ణనీయమై యలరారెను. అట్టిపట్ల న య్యద్వైతమతగురు ద్వితయము చాలకాలముక్రిందఁ జార్వాకాది దుర్మతస్థుల జయింప వెడలిన శంకరభగవత్పాదులుం బోలె బ్రహ్మసమాజాది ప్రాకృత మతములఁ బటాపంచలుచేయ బయలువెడలినట్లు ప్రస్తుతిపాత్రంబై పరంగెను. వీరంద ఱివ్విధంబున విలసిలుటయు వేదపురుషు విగ్రహ మునకు విధివిహితపూజలం గావించి వివిధమాల్యాంబరాభరణవిశిష్టం బుగా విమానంబుపై వేంచేయించి యూరేగింపునకుఁ బ్రారంభిం చిరి. బహువిధవాద్యంబు లొక్కపెట్టున మ్రోసెను. వేదపురుషు విమానంబువెనుక నానాచార్యాధిష్ఠితములగు నాందోళికలన్నియు నరుగ సాఁగెను. గజారూఢులై కొందఱును హయారూఢులై కొందఱును ననఆరూఢులై కొందఱును నెందఱో శ్రీమంతులు ముందువెనుకల ముసరియుండిరి. స్వస్తివాచనములుసల్పుచు ఛాందసులును దుర్మత దూరీకరణప్రస్తావములుచేయుచు దోషజ్ఞులును గపర్దిం గీర్తించుచు గాయకులును బరమేశ్వరు భజించుచు భక్తులును నిట్లే యెవరికిఁదగిన భగవత్సేవ వారు సేయుచు బజారులు పట్టకుండ నడవఁదొడఁగిరి. కౌపీనములు పెట్టుకొనియుఁ గాషాయవసనములు కట్టుకొనియుఁ బలాశ వేణుదండంబులు పట్టుకొనియు స్వాశ్రమధర్మంబులం దప్రమత్తులగు బ్రహ్మచారులును బరివ్రాట్టులును బార్శ్వద్వయముం బరిష్కరించిరి. అట్లుత్తమవీథులన్నియు నూరేగించి త్రిపథగం దీర్థమాడి ప్రాగుక్తపరి షత్స్థానంబునం బ్రవేశపెట్టిరి. మఱునాఁడు మహాసభ. ౧౨ గంటల ...డి ప్రారంభింపఁబడియెను.

...డితులందఱుం బదిగంటలకే ప్రసాదమును భక్షించి ప్రవేశ ...ట్టుకొని పరుగుపరుగున నరుగుదెంచిరి. ద్వారికులు ... గుర్తులునిచి యందఱ నంతఃప్రవిష్టులఁ గావించిరి. ...రులును బత్రంబుల విలిచియో పరిచయబాహుళ్య ...రిష్కరించిరి. పదివేలమంది ప్రజలచేఁ బటకుటీ ...ము. పదివేలమంది ప్రజలలోఁ బండితులే రెండువేల ...ర్మాచార్యులును జయజయధ్వానములతో స్వస్థానము

లలంకరించిరి. వేఱువేఱ నారాధింపఁబడిరి. అధ్యక్షత నంగీకరించిరి. అచటికరుదేరని యాయాయిపీఠాధిపతుల యభిప్రాయముల ననంత కృష్ణశాస్త్రిగా రనువదించిరి. పుష్పగిరిపీఠపక్షమున మల్లాది రామ కృష్ణ చయనులవారు లేచి మాటలాడిరి. సమితిసంపాదకుల స్వాగత పత్రము చదువఁబడియెను. ఆహ్వానసంఘాధ్యక్షులగు నా కాశీమహా రాజుగా రనారోగ్యవశత నం దరుదేరఁజాలక యాత్మజు నంపించిరి. అయ్యువరాజు లాస్థానవిద్వాంసుచే స్వాగతాధ్యక్షణముం జదివించిరి. ముద్రితములైన తదభిభాషణపత్రంబులు ముఖ్యులకుఁ బంచిపెట్టించిరి. కాని ముఖ్యుల కవి కొందఱికి ముట్టుట కష్టమయ్యెను. మాకుమాకని చేరినవారందఱుం జేతులుసాఁచిరి. కొందఱు గుంజుకొనిరి. ఇచ్చువారి కెదియుఁ దోఁపకుండఁజేసిరి. అవియేకాదు. అనేకుల యభిభాషణము లట్లే యచ్చువేయించి యటఁ బంచిపెట్టించిరి. అట్టియెడలనెల్ల నత్యంత కోలాహలము బయలువెడలుటయు నప్పనినుండి వారు విరమింప వలసినవారగుచు వచ్చిరి. అదియంతయు నంతంతమాత్రపు టమర భాషాజ్ఞానముగల యల్పుల యాడంబరము. అట్టి పండితంమన్యులే యాపత్రంబుల నొక్కరొక రొకటి రెండు మూఁడు నాల్గుగూడ నొడిసి గుంజుకొని తద్గ్రహణాశక్తులగు తజ్జ్ఞుల కొకమాఱు చూచుట కేని యీయక తావన్మాత్రముననే కృతార్థంమన్యు లగుచుందురు. అగుఁగాక-అది యట్లుండనిండు.

ఆహ్వానసంఘాధ్యక్షు నభిభాషణ నావలినెలలలో వీలునుబట్టి ప్రచురింతును. ప్రబంధకారిసభాధిపతులగు పంచాననతర్క భట్టాచార్యులవారు భాషించిరి. వారు వంగదేశపండితు తము శ్రీమంతులు. అఱువదియబ్దము లరిగినవారు. ఆ యాత్మగ్రామము విడిచి యవిముక్తవారాణసీక్షే యున్నవారు. సనాతనధర్మనిరతులు. వీరు వృద్ధ షించి యారోగ్యముగూడ లేక ప్రకృతము బల డిరి. అట్టివారయ్యు నాందోళికపై నాసభాస్థా యచ్చొత్తించిన తమ యభిప్రాయ మంతయు నాత్మ

బోవుచు నమ్మహాపండితమండలి యవలోకనమునఁగలిగిన యానంద
మునను నజ్ఞులొనరించు ననద్వాదములవలనఁగలిగిన యావేశమునను
నైదే నిముసములు వ్యాహరించిరి. సంఘసంస్కర్తృబ్రువులు సలుపు
స్వధర్మహానికి జనించిన స్వక్రోధమును సభను వెళ్ళఁగ్రక్కిరి. ఉద్రేక
పూరితమైన యుచ్చారణతో నొడలుమఱచిరి. అట్టిపట్ల నాత్మజుండును
ననంతకృష్ణశాస్త్రిగారును జెఱియొకచెక్కఁ బట్టుకొని యురుగుపై
నుండి దింపి యందలమెక్కించి యగారమ్మున కనిపిరి. ధర్మవిప్లవముచేఁ
దంతప్యమానమగుటఁ దద్భట్టాచార్యుల తలంపు తాదృ గుద్రేకము
నకుఁ దావొసంగెనుగాని తదన్యముకాదు. పదంపడి భట్టాచార్యుల
పట్టి ప్రబంధమును బఠించెను. అనంతర మనుపస్థితులగు ననేకార్యు
లంపిన తెలిగ్రాములు చదువఁబడియెను. తదుపరి ధర్మాచార్యులు
తగురీతి నుపన్యసించి తమ నిర్ణయములఁ బ్రకటించిరి. మహాజనకల
కలంబున మా కంతగా వినిపించినది కాదు కాని ప్రతివాదిభయంకరా
నంతాచార్యులవారును రామానుజసంప్రదాయయుతులగు రెండవ
వారును గాలవ్యవధితో గంభీరోపన్యాసమును గావించిరి. అద్వైత
పీఠస్థులకును విశిష్టాద్వైతపీఠస్థులకును నావంత భాగవతధర్మదీక్షావిష
యమునఁదప్ప నభిప్రాయభేద మన్యత్ర యగుపడదు. అది యవ్వారి
నిర్ణయములలో నాలోకింపఁగలరు. కాని స్వకీయోపన్యాససమయ
మున సభాస్తారులలో నొకరు చక్కగా వినరామిని సందిగ్ధమానసులై
యెలుంగెత్తి యేమో ప్రశ్నించుటయు నయ్యది యాక్షేపకప్రశ్నమని
లు నా రామానుజపీఠస్థు లాగ్రహపూరితులై స్వశిష్యునొకని
మున కనిపి సముపన్యసింపించిరి. ఆ యుపన్యాససారాంశ
ల నెవరో యధిక్షేపించిరనియు నట్టిజంబుకములనాచార్యు
రేకుండఁ దామే సింహములై సంహరింపనున్నార
యది. అట్టిసూచన యగుపడి యగుపడకమునుపే
ముగా జరుగుచున్న సభాకార్యమున కంతరాయ
చున్నదని యసహ్యించుకొని యనంతకృష్ణశాస్త్రిగా
నాఁగక మల్లాది రామకృష్ణచయనులవారు లోనగు

మతిమంతులు కొందఱు లేచియే పోయిరికాని వర్తించిన వడలి లక్ష్మీనారాయణశాస్త్రిప్రభృతు లుద్రేకపూరితులై గ్రామసింహములని గడబిడసేయఁ గడఁగుటయు స్వాగతసమితిమంత్రులగు ననంతకృష్ణశాస్త్రిగారు శాంతిచెప్పుచు మెల్లగా నుపన్యాసకుని దింపివేసి యీపక్షమునను సింహములున్నవి యీపక్షమునను సింహములున్నవని యందుల కుత్తరమిచ్చుచు సాయంసమయమగుట సభ సమాప్తిచేసిరి. అనతిక్రాంత వేదశాస్త్రులమగు నందఱము నొకటిగావలసిన యధర్మావిర్భావావసరమున యత్కించిదభిప్రాయభేదముతో నన్యోన్యము కలహించుట యసమంజసమని యనుచు నశీతిద్వయము యజురామ్నాయ మధ్యయనముచేసి చతుశ్శాస్త్రవేత్తలై విద్యారణ్యభాష్య ప్రకారము వేదమున కర్థముచెప్పఁగల వడలి లక్ష్మీనారాయణశాస్త్రిగారు మొదలగు విద్వాంసులు విడుదులకు వెళ్లిపోయిరి. మఱునాఁడు మధ్యాహ్నమున మరల సభాభవనమునకుఁ జనుదెంచిరి. యథాపూర్వంబుగా జేరాయంతయుఁ బ్రజలచేఁ బరిపూర్ణమయ్యెను. ఆచార్యపురుషు లగ్రపీఠము లధిష్ఠించిరి. ఆనాఁడు దర్భాంగమహారాజులును సభకరుదెంచిరి. ధర్మాచార్యుల యాజ్ఞానుసారము తత్సభకధ్యక్షతవహించిరి. ప్రాఙ్ముద్రితములై యున్న ప్రారంభోపన్యాస పుస్తకములఁ బంచిపెట్టించి పఠింపింపఁ బ్రయత్నించిరి. ఇయ్యది హిందీభాషయం దున్నదికాని బృందారక భాషను గాదు. సభారంభము నుండి సకలోపన్యాసములును సంస్కృతభాషనే సల్పఁబడుచున్నవి. అవియేయననేల సభకు సంబంధించిన సకలసంభాషణములును ద
సభకురానిచ్చుట పోనిచ్చుట కూర్చుండఁబెట్టుట కోలాహ
మున్నగు సమస్తకార్యములుసలుపు శాంతిసైనికులు
సహితము సంస్కృతము మాటలాడువారే. వారు
వర్తింపక వయస్థులు వాదులాడుటయు సంస్కృతవ
ములగు వస్త్రాలంకారనైపథ్యములవలన సంప
సామాన్యులుగనో కనఁబడు జనులెల్లరును సం
ధానముఁ జెప్పువారే. అదియు శుష్కసంస్కృతము

జటిలము. శాస్త్రిజటిలమే కాదు. మహామహోపాధ్యాయ భట్టా చార్యాది బహుబిరుదభూయిష్ఠ వాగుత్సృష్టము. అట్లు సర్వము సంస్కృతమై పూర్వపు భోజసభం బురుడించు నీసభ హిందీభాష నుపన్యాసముం జదివించుట కిష్టపడక యందఱును నవలోకించుచుండ నాశుధార నపుడు వ్రాసి దర్భాంగమహారాజాగారు సంస్కృతమునం జదివించిరి. ఆశుకవిత్వమైనను నవ్వాణి యపశబ్దరహితమగుట యేకాక యత్యంతగంభీరమును ననేకాలంకార సహితంబును నై యాశ్చర్య ముం గలిగించెను. అముద్రితమగుట నది యందఱకును నలభ్య మయ్యెను. బ్రాహ్మణసమ్మేళనపత్రికం బ్రచురింపంబడి ప్రాప్తించి నచో చదువం గలము. ఇదియైనపిమ్మట హిందీదిగూడం జదివించిరి. ఎంతయైనను సంస్కృతమువచ్చినవారు సహస్రద్వయముకన్న నెక్కువ లేరు. తత్సభ దశసహస్రజనవిశిష్టము. రెండువేలమంది పండితులను నింక రెండువేల యితరదేశస్థులను దీసివేసినను నాఱువేలమంది యందు హిందూస్థానులు. తజ్జనులకెల్లరకుం దెలియుటకై దర్భాంగమహా రాజు తద్విధం బవలంబించెను. ఈయుపన్యాసమైనపిమ్మట హిందీ ండితు లెల్లరు నింక లేచిరి. అనంతకృష్ణశాస్త్రి నాశ్రయించిరి. న్మధ్యమునకుం జనుదెంచిరి. ఉపన్యాసము లొసంగంజొచ్చిరి. దేశస్థులమును నవిదితతద్భాషులమును నగు నస్మదాదుల కవి ్యారోదనములుగా నగుపడియెను.

ర్వాణ్యా వాణ్యా వక్తవ్యం, నత్వన్యభాషయా " యని పలికితిమి. "అపరిచిత తద్భాషాఃపాత్రా బహవః. అస్మా తునామ " యని యనంతకృష్ణశాస్త్రిగారే యందుల . . వంగభాషనుగూడ వచింపంజేసిరి. హిందీయైనను ఒకముక్క తెలియుచుండెఁగాని యిది యింకను నేవ తువయ్యెను. ఆంధ్రభాషనుగూడ నుపన్యసింపుడని

యానతిచ్చిరి. అది యెవరికిని నిష్టముకాలేదు. ఎల్లదేశములవారికిని నీసభాతత్త్వ మెఱుకపఱచుటకే కాని యితరముకాదు. దానను దీనను దరణి యరిగి తల్లికడుపునఁ జొరఁబడియెను. ఈనాఁటిసభ యెఱుఁగనివారి కొఱకైనదేకాని పండితులకుఁ గావలసిన ప్రకరణ మంతయుఁ బ్రథమదినమే పరిపూర్తిఁబొందినదని భాషించుకొనుచు భాగీరథీపరిసరమునకుఁ బనివిని నిర్వర్తితసంధ్యావందనులమై నిలయ ములకుఁ జేరితిమి. నిశాభోజనములుచేసి నిద్రించితిమి. యథాపూర్వం బుగా మఱునాఁడుగూడ నఖిలాహర్ముఖకృత్యంబులును నాచరించి యన్నంబు దిన్నవారమై యపరాహ్ణమున కఖిలభారతవర్షీయ బ్రాహ్మణమహాసమ్మేళనకార్యస్థానమున కరిగితిమి. అందఱును నాగ తులైరి. ఆదర్భాంగమహారాజులే యధ్యక్షపీఠం బలంకరించిరి. తత్పూ ర్వదివసంబులంబోలెఁ దత్తత్కార్యశేషంబులు నడచెను. సంస్కృత విశ్వవిద్యాలయమొకటి కాశీపట్టణమున స్థాపించుటకు సభాసంపాద కులగు ననంతకృష్ణశాస్త్రిగారు సంకల్పించిరి. పరిషన్మధ్యంబునం బ్రకటించిరి. హరిః ఓమని యందుల కయిదులక్షలరూపాయలు దర్భాంగమహారాజుగారు చందా వేసిరి. వారివెంటనే వల్లభపీఠస్థ లును లక్షయో తదధికమో తమరు వేసిరి. సనాతనధర్మమునకు యని సభికులెల్లరును జప్పట్లుగొట్టిరి. మదనమోహనమాళవ్యాగ మఱియొక విశ్వవిద్యాలయ మవిముక్తక్షేత్రమునం దదివఱకే స్థా బడియున్నది కాని యది కేవల మాంగ్లవిద్యాప్రధానమై ద్యన్యవిద్య లుపాంగములుగా నుండియుండెను.

అట్లుగాక సంస్కృతమే ప్రధానముగను దక్కటి ములుగను నుండ నీవిశ్వవిద్యాలయ మేర్పాటుచేయఁబ యునుంగాక యాశ్రమధర్మంబులును ననుష్ఠింపింపఁబడున మున నింగ్లీషునేకాక యీ సంస్కృతమును జదివి యెన్ని

లిచ్చి యెంతయు వంతుకెక్కిన యిలాసురులుగూడ వర్ణాశ్రమధర్మ
ములవదలిపెట్టుచున్నారు. పాశ్చాత్యనాగరికతనేప్రశంసించుచున్నారు.
ప్రసిద్ధివడయుటయే ప్రధానముగా భావించుచున్నారు. తీర్థయాత్రలు
మాకెందుకనుచున్నారు. కాశికి వచ్చియు గంగ పట్టకుండఁ బోవు
చున్నారు. ఏపంపునీళ్ళో కలశముల నింపుకొని చని యిదియే గంగ
యని యెల్లరకుఁ జెప్పుదుమనుచున్నారు. గ్రహణమని గంగాస్నానము
నకుఁ బ్రజలు లక్షోపలక్షలు వచ్చుచుండఁ దాము వచ్చినపని మై
పోయినదని తద్దినముననే తరలఁజూచుచున్నారు. సత్కర్మానుష్ఠాన
పరులని జను లనుకొనుటకే వారి యాచరణగాని తలఁపునందు ధర్మ
తత్పరత కలిగికాదు. అట్టివారినందఱిని నపమార్గమునుండి త్రిప్పి
సన్మార్గమునఁ బ్రవేశపెట్టి భూమ్యసురుల వర్ణాశ్రమధర్మముల సం
రక్షించుటకయియే యీవిశ్వవిద్యాలయము నేర్పఱచుట. సర్వేశ్వ
రానుగ్రహమున సంకల్పితము సఫలమైనచో జగమంతయు స్వర్గము
నకు మెట్లుగట్టును. అంత ధర్మాచార్యుల యాశీర్వాదములతో మంగ
ళాంతముగాసభ సమాప్తమయ్యెను. అహోరాత్రయము నయిన యమ్మహా
సభలో నడ్డుప్రశ్న వేసినవాఁడే లేఁడు. అట్టిచో గోలకొండ యేమో
కూయ మొదలిడినది. పాపము దీనికి మాటలుగూడ సరిగవచ్చినట్లు
లేదు. బ్రాహ్మణు లనుటకుఁగూడ నోరు తిరుగక కాఁబోలు బాప
నోళ్ళనగుచున్నది. బ్రాహ్మణశబ్దము నోటఁబట్టకున్నను బాపలని
నేని లేకపోయినది. సంస్కృతమునే చచ్చినభాషయను
వచ్ఛబ్దము లెట్లు నోటఁబట్టఁగలవు? ఇంకను నిది యిలా
వేలయేండ్లక్రిందటి ముచ్చటలతోఁ గాలముగడపినారని
రెండుయుగములనాఁటి ముచ్చటలే వారికిఁ గావలసినవి.
ముచ్చటలకు మురియువారు కారు. సంఘసంస్కారప్రవా
హవదవశతాబ్దమైనను నచ్చదు. ఏఁబదవశతాబ్దమైనను

నచ్చదు. ఆడపిల్లలకుఁ జిన్నప్పుడే పెండ్లిండ్లుచేయవలెనని యనక
కన్నప్పుడు చేయవలెనని యనవలయునుగాఁబోలు. కాశీసభలో
నెవరో కాదుకూడదని వ్యతిరేకముగా మాటలాడెదమనుటయు ఖబ
ర్దారని యగ్రాసనాధిపతి యాజ్ఞవెట్టుటయుఁ గాశికే తెలియనప్పుడు
గోలకొండ కెట్లుతెలిసెనో. ఇదియంతయు నున్మత్తప్రలాపము. కసిపోక
కల్లలాడుటయే కాని తెల్లమిట నొక్కటియులేదు. బ్రిటీషురాజ్యము
వారు పత్రికలవలన నేమో పీకుకొని తినుచున్నారని నిజాము
రాష్ట్రము వారును నీలగిరి నిలఁబెట్టిరి. తెలుఁగును వెలిగించిరి.
కాని నీలగిరి నీల్గినది. తెలుఁగు తీఱెనది. మరల గోలకొండ బయలు
వెడలి ఘూర్ణిల్లుచున్నది. ఈమురిపె మెంతకాలమో యీక్షింప
వలయును. గోలకొండకేమి. కొదవవానికేమి. ప్రజలకుం బోలెఁ
బత్రికలకును బ్రాఁత రోఁతయుఁ, గ్రొత్త వింతయు నైనయది. అగుఁ
గాక. మాకుమాత్రము ప్రాఁతదే ప్రీతిపాత్రము. ప్రాఁతయేమి. క్రొత్త
యేమి. గుణసహితము కొనితీరుదుము. తద్రహితమును ద్యజియిం
తుము. అట్లుకాశీపురిని మహాసభ యైన మాపటిజామున విషయ
నిర్వాచనసభ విజృంభించెను. విచక్షణులే దాన విచ్చేసిరి. పదినుం
డియుఁ బదివిషయములను బ్రస్తావించిరి. జాతీయమహాసభవలె నేఁటేట
నిట్లే యొకక్షేత్రమున నఖిలభారతీయబ్రాహ్మణమహాసమ్మేళన మగు
చుండవలెనని నిర్ణయించిరి. కాఁబోవుసభ కాంచీక్షేత్రమున గటిచేసిరి.
బ్రాహ్మణమహాసమ్మేళనమును ప్రతికయే యొక డుండె ప్రతి
పాదించిరి. ప్రతిపాదనమే కాదు. ప్రారబ్ధమై ప్రచురిం
యున్నయది. అవిముక్తక్షేత్రమున నైన యఖిలభార
హ్మణమహాసమ్మేళనమున కరుదెంచిన యఖిలపండితు
ములును నాపత్రిక ప్రచురించెడిని. అందుఁ బ్రకటింపఁ
మభినవసరస్వతియుఁ బ్రచురించును. అపరిచితులైన య

సుల యభిధానముల నంత పర్యంతముఁ బ్రకటింప నసమర్థము. అన్య దేశస్థులవే కాదు. ఆంధ్రదేశ స్థులవే యలవికాకపోయెను. ఆంధ్ర దేశస్థులవే కాదు. ఎవ్వరెవ్వ రీసభకుఁ బుష్పగిరిపీఠప్రతినిధులుగా నేతెంచిరో వరుసగా వారిపేళ్లు ప్రచురించుటకే వశమయినది కాదు. అంతసంబాధమున నది యెవరి కలవియగును? పుష్పగిరిస్వాముల వారు పొందని రైల్చార్జీలుపంపినది యిరువదినలుగురికి. పోయినవారు సుమారు ౨౦ మంది. అందు నాస్మృతికిఁ దగిలినపేళ్ళు ౧౬. ఆ ౧౬ దిగువఁ దిలకింపుఁడు.

అఖిలభారతవర్షీయ బ్రాహ్మణమహాసమ్మేళనమునకు ౫౦ దేసి రూపా యలు రాకపోకల ఖర్చులిచ్చి శ్రీజగద్గురు పుష్పగిరి స్వాములవారిచేఁ బనుపఁబడిన పండితులు.

౧ మల్లాది రామకృష్ణవిద్వచ్ఛయనులవారు - అమరావతి.
౨ మల్లాది ఆంజనేయశాస్త్రిగారు - గోరంట్ల.
౩ మల్లాది రాఘవశాస్త్రిగారు - అమరావతి.
౪ మల్లాది దక్షిణామూర్తిశాస్త్రిగారు - అమరావతి.
౫ మల్లాది హరిశంకరశాస్త్రిగారు - అమరావతి.
౬ మల్లాది విశ్వనాథశర్మగారు - శ్రీకాకుళం.
౭ వడలి లక్ష్మీనారాయణశాస్త్రిగారు.
౮ వేమూరు రామబ్రహ్మశాస్త్రిగారు.
వేమూరు శ్రీరామశాస్త్రిగారు శతావధాని - బెజవాడ.
[illegible]ంటి పిచ్చయ్యశాస్త్రిగారు - వేమూరు.
[illegible]ంటి శ్రీరామశాస్త్రిగారు - తెనాలి.
[illegible]ల్లి సుబ్బరాయశాస్త్రిగారు.
[illegible]ర్తి మార్కండేయశర్మగారు - చెన్నపట్టణం.
[illegible] శ్రీరామశాస్త్రిగారు - ఉమామహేశ్వరపురాగ్రహారం.
[illegible]మంచి లక్ష్మీనారాయణశాస్త్రిగారు - నర్సారావుపేట.
[illegible]ాటి పట్టాభిరామశాస్త్రి - జాసపాడు.

మఱియుఁ గొందఱు గలరు. ఈపదునాలుగురిలో నెన్నికకు వచ్చి మహాసభలో మాటలాడినవారు మల్లాది రామకృష్ణ చయనులవా రొక్కరు. ఆంధ్రదేశమున కంతటికిని నాచయనులవారును, దాతా రాయుఁడుశాస్త్రులుగారునే తత్సభలో మాటలాడినవారు. మాటలాడుటయే కాదు. మధ్యవర్తులుగానుండి చర్చింపఁబడిన సప్తదశప్రశ్నోత్తరములపై సమ్మతులిచ్చినవారు గూడ. ధర్మాచార్యులుగాక తత్ప్రశ్నోత్తరములపై సమ్మతులిచ్చినవార లిరువదియిద్దఱు. ఆ యిరువదియిద్దఱిలో వీరు నిరువురు. ఈయిరువదియిద్దఱిపేళ్లను వీరి నిర్ణయములును బుష్యమాసపత్రికలోఁ జూడఁ గాంచఁగలరు. మఱియు. అఖిలభారతవర్షీయబ్రాహ్మణ మహాసమ్మేళనమున కరుదెంచిన యభిజ్ఞులలో నత్యంతము నభివర్ణింపఁదగినవారు సంతోజీమహారా జను సాధువు లొక రున్నారు. ఆయన మహారాష్ట్రబ్రాహ్మణుఁడు. అద్వైతి. పండితుఁడు. నివాసము జబ్బల్పురమునకు సమీపమున నర్మదాతీరస్థమగు కుకురుముండాయను నొక గొప్ప గ్రామమున. పండరినాథునకుఁ బరమభక్తుఁడు. ప్రతివత్సరముఁ బాదచారియయియో బండిమీఁదనో పండ్రాపురయాత్ర చేయుచుండునఁట. రైలెక్కఁడు. సనాతనధర్మనిరతుఁడు. అందువలననే యద్యతనమైన యధర్మావిర్భావమున కలమటపడుచు నైదేండ్లనాఁడే యఖిలభారతవర్షీయబ్రాహ్మణమహాసమ్మేళనమునఁ జర్చింపఁబడిన సగ
ముల శాస్త్రిజ్ఞులఁగూర్చుకొని చర్చించి యాచర్చపైఁదేలి:
ననంతకృష్ణశాస్త్రిగారిచే సనాతనధర్మప్రదీపమని ఘనమై
వ్రాయించి యాగ్రంథమంతయు రెండుసంపుటములుగా :
వ్యయముతో నచ్చువేయించి యద్దానిపై నఖిలభారతవర్షీ
ణమహాపండితుల యభిప్రాయముల నార్జింప నభిలషించి
ముల కనిపియున్నవాఁడు. అయినను నంతమాత్రముననే

యభిజ్ఞు లాత్మాభిప్రాయము లనుపమి నఖిలభారతవర్షీయ బ్రాహ్మణ మహాసమ్మేళనము చేయించుటకై యనంతకృష్ణశాస్త్రిగారితో నాలోచించుటయు నమ్మహానీయుఁ డేపండితులతో యోజించెనో యేయే మహారాజుల దర్శించెనో యేమేమిచేసెనో యేమో కాని యెన్నెన్ని దేశములనో భోరుకొనఁజేసి యిందఱుపండితుల నిందఱుశాస్త్రజ్ఞుల నిందఱు మహామహోపాధ్యాయుల నిందఱుభట్టాచార్యుల నీకాశీ క్షేత్రమునకు రప్పించి యింత ధర్మచర్చ పొసఁగించి యిట్టి తీరుమానములఁ జేయించి యిదియంతయు నింగ్లీషున మార్పించి యిండియా చక్రవర్తినిగూర్చి యింగ్లండునకుఁ బంపఁగలిగెను. అదియే యఖిల భారతవర్షీయ బ్రాహ్మణమహాసమ్మేళనము. ఆసమ్మేళననాటకమున కనంతకృష్ణశాస్త్రిగా రొక సూత్రధారుఁడై యంతయింతలోపము లేకుండ నార్యవిద్వత్పాత్రంబుల నాడించి యున్నవాఁడు.

ఆ శాస్త్రజ్ఞానము నా సనాతనధర్మతత్పరత నా కార్యదీక్ష నా చాకచక్యము నా సంస్కృతవాగ్ధోరణి నా సమయోచితవర్తనము నా యఖిలజనవశీకరణశక్తి నా రాజమాన్యత నా ధీరత నా యౌదార్యము నభివర్ణింప నలఁతుల కలవికానివి. ఆ నాటకసూత్రధారు జన్మభూమి పాలకాడు. ద్రావిడబ్రాహ్మణుఁడు. ఎక్కడెక్కడఁ జదివెనో యేయేగురువుల శుశ్రూషఁజేసెనో కాని యధిగతశాస్త్ర
జ్ఞుఁడును నార్జితమహామహోపాధ్యాయబిరుదుఁడును నాచరిత
శాంతియునై ప్రప్రథమమునఁ దిరుపతి సంస్కృత
పపాధ్యాయుఁడుగాఁ జేరి సక్రమముగా స్వయశోవల్లి
లకుం బ్రాకించుటయుఁ గలకత్తా యూనివర్సిటీవారు
ముమునకు విద్వాంసుఁగాఁ దీసికొనిరి. ౫౦౦ రూపాయల
ట్లఖిలభారతవర్షీయబ్రాహ్మణమహాసమ్మేళనగ్రంథము
జుగారిచే నారంభింపఁబడి యనంతకృష్ణశాస్త్రిగారిచే

సమాప్తిఁ జేయఁబడుట నమ్మహాత్ము లిరువురును నభివంద్యులనుట కాటంకముండదు. అనంతకృష్ణశాస్త్రిగారిచే వ్రాయించి యయుత రూప్యములు వ్యయపెట్టి యచ్చుగూర్పించినను నా సనాతనధర్మప్రదీప మఖిలభారతవర్షీయబ్రాహ్మణమహాపండితుల యభిప్రాయార్థ మనిపి నదే యైన సిద్ధాంతితముగాకునికి నఖిలభారతవర్షీయబ్రాహ్మణమహా సమ్మేళనమున సిద్ధాంతీకరింపఁబడిన ప్రకారము మరల ముద్రించు టకుఁగా సంతోజీమహారాజుగా రొకనాఁడు సనాతన ధర్మోజ్జీవనాపర నామముగు సమాలోచనసభ నలిపిరి. తత్పునర్ముద్రణమునకు దశ సహస్రరూప్యంబులు కావలయునఁట. దశసహస్రములైనను శతసహ స్రములైనను దత్సంతోజీమహారాజుగారికి ధనలోపము లేదఁట. ఆయ నకు భూములవలనవచ్చు నాదాయ మబ్దమున కైదువందలే యఁట. కాని యీదినము కావలెనన్న నెన్నివేలైనను నీయఁగల శిష్యజన మున్నదఁట. అట్టిశిష్యజనుల కధిరాజగుటవలననే యాయన మహా రాజశబ్దవాచ్యుఁ డయ్యెనుగాని యవనీచక్రమునకు రాజయి కాదు. కర్నాట మహారాష్ట్రదేశములఁ జాలమంది సాధుజనులు సచ్ఛిష్య శతములచే సంసేవితులగుచుఁ బ్రభు మహారాజాది పట్టంబులం బరఁగు చుందురు. హుమ్నాబాదా మాణిక్యప్రభువే యిందులకుఁ బెద్దదృష్టాంతము.

కలకత్తావిశ్వవిద్యాలయమున ఘనపండితుఁడై యుం
కాక వేజోకవిశ్వవిద్యాలయమును విరచింపఁ ద్వార
మహాసమ్మేళనకార్యమున మగ్నుఁడును నైన యనంత
రిఁక నీభర మేను మోయఁజాలననియు నెవరిపైనైనను
మొట్టమొదటనే చెప్పివేసెను. అంత నంతభర మాదే
యన్యుల నన్వేషించి యనంతరకార్య మాలోచింపవ-
నాఁటిసభ ముగించుచు నపుడట కరుదెంచిన యస్మ

ధానము లోకకొన్ని లిఖించుకొని యవసరమగునపుడా సనాతన ధర్మోజ్జీవనీసభ కాహ్వానింతుమని యాజ్ఞయిచ్చిరి. శుకదేవపురమున సూరిజనులం జేరిచి సంతోజీమహారాజుగారు సత్కారములుగూడ సలిపియుండిరి. వారేకాదు. కరవీరపీఠాధిపతుల గౌరవార్థముగా నొక సభగూర్చి యనంతకృష్ణశాస్త్రిగారును బండితుల బహూకరించిరి. కరవీరపీఠాధిపులకుఁ గలధౌతపీఠమును సలిపించి యిచ్చిరి. సమ్మేళనము సమాప్తమైన మఱునాఁడే మదనమోహనమాళవ్యగారు మఱియొక సభ గావించుచుఁ బండితులకుఁ బ్రవేశపత్రంబులం బంపించిరి. వీలైన విద్వాంసులు వెళ్ళివచ్చిరి. సమ్మేళనంబునంబోలె సహస్రదళకము చనుదెంచకున్నను నైదాఱువందలజను లరుదెంచిరి. తత్సభాధిపతులు గోవర్ధనమఠాధిపతులైన భారతీతీర్థస్వాములవారు. అయినది యఖిల భారతవర్షీయబ్రాహ్మణమహాసమ్మేళనము. మఱునాఁడే మఱియొకసభ. ఇంతకును మాళవ్యా యిటొకకాలు నటొకకాలు పెట్టుచున్నవాఁడు. సభాధ్యక్షులైన స్వాములవారు స్వరాజ్యవాది. అదికారణముగా నాసభ యఖిలభారతవర్షీయబ్రాహ్మణమహాసమ్మేళనమున కర్రిప్రాయ యయియే బయలువెడలినదని యనేకు లభిప్రాయపడిరి కాని యట్లు కాలేదు. అందును సనాతనధర్మమే సంస్థాపితము. పరివర్తనము పనికి రాదనియే ప్రతిపాదితము. ఎటువచ్చియుఁ బ్రణవరహిత పంచాక్షర

' పదజాలుగూడఁ బఠింపవచ్చునని బ్రాహ్మణమహా

...నఁ బ్రతిపాదించినట్లే రామతారకము చండాలురు

జపింపవచ్చునని సముపన్యస్తము. బాలికావివాహశాసన

...రాఙ్ముఖులై ౧౧ యేండ్లకుఁబైని పెండ్లి పనికిరాదనిప్రతిఘ

...నమోహనమాళవ్యాగారు సంపాదకులుగానున్నట్టియు స్వ

...ముపంటి సంస్కృతవాణియుఁ బారములేనిపాండిత్యముం

...ర్థస్వాములవా రధ్యక్షులుగానున్నట్టియునాసభ భారతీయ

బ్రాహ్మణమహాసమ్మేళనమునకుఁ బరమమిత్రమేయగునుగాని యమిత్ర మెట్లగును? తనకును సనాతన ధర్మమందుఁగల తత్పరతను హాదృక్పండి తులువచ్చినప్పుడే వెల్లడించుటకు మాళవ్యాగారు సమ్మేళనము వెంటనే సభగూర్చిరి. తద్దేశీయులై తఱచు తత్పట్టణమే ధామముగానుండుచున్న మాళవ్యావంటి మహనీయులకుఁ దెలియని యంశములు గుప్తస్వనాముఁడగు గోలకొండకోవిదునకుఁ దెలిసెఁగాఁబోలు. దండివ్యాసమును దత్పత్రికకు దక్షిణపెట్టినాఁడు. సత్యవాదినని యసత్యములే యనేకము వ్రాసినాఁడు. కొలికి పూసవలెఁ గొలఁదివిషయ మొకటి కనఁబఱచిన నతని యసత్యము లందఱికి నవగతము లయ్యెడిని. అనంతకృష్ణశాస్త్రి గారును రాజేశ్వరశాస్త్రిగారును లక్ష్మణశాస్త్రిగారికిఁ దనయులఁట. తండ్రికొడుకులు మువ్వురును దత్సమ్మేళనముఁ జేయించిరఁట. ఆసత్యవాది యవిదిత తద్వృత్తాంతుఁడనుట కాయంశ మొకటి చాలెడిని. యథార్థమెఱుఁగఁగోరు వా రీయొక్కయంశమును ముందు విచారింపుఁడు. "పంచులు వాదవివాదముల నాలకించి ధర్మాచార్యులయొద్ద నివేదింప ధర్మాచార్యులు తమకిష్టమైనవిధమున తీర్పుచెప్పవలెనని కార్యనిర్వాహకులు సమ్మేళనముకొఱకు కొన్ని నియమములను సిద్ధపఱచియుండి" రనునది మఱియొక యసత్యము. ధర్మాచార్యుల తీరుమానములును మధ్యస్థులతీరుమానములును వేఱువేఱుగా నుండుటయే యీయసత్యమును ఋజువుచేసెడిని. అందు ధర్మాచార్యుల తీర్మానము లిందుఁ బ్రకటితములు. మధ్యస్థపండితుల తీర్మానముల మఱియొక మాసమునఁ బ్రచురింతుము. సంఘసంస్కారజపపర స్వమతవ్యాప్తికిఁగా సత్యదూరములు చాల వ్రాసి జనుల త్మ్రల సల్పుచుందురు. అయినను వారికి నిజము నిలకడమీఁ యుచునే యుండును. అట్లుగాన నపశబ్దభూయిష్ఠములగు వ్రాతల ఖండింపఁబూనుట మురికినీటిగుంటను గదలించినట్లు మించుచున్న వారము.

అఖిలభారతవర్షీయ బ్రాహ్మణమహాసమ్మేళనే
ఉపస్థితానాం సర్వేషాం ధర్మవిచార్యాణాం నిర్ణయాః ॥

అతిహినామ ప్రమోదతేఽంతరంగ మస్మాకం నిష్ప్రత్యూహం ప్రచలితాం అఖిలభారతవర్షీయ బ్రాహ్మణమహాసమ్మేళనవిచారణసభాం నిరీక్షితవతాం. విరళాఃఖ ల్వేవంవిధ స్వత్త త్తంత్రనదీక్షానాం విదుషాం ఏకత్రసమాగమః, విరళతరాచ ప్రాచ్యాం మర్యాదామాశ్రిత్య క్రియమాణా ధార్మికచర్చా. విశేషతశ్చ సౌహార్దేన సర్వధాతు భగవతః పరేశితుః కృపయా సానందం నిర్వర్తితా విచారసభా. ఏత త్పున ర్మహాంత మానంద ముపజనయ త్యస్మాకం యదత్ర ధర్మపీఠగురూణా మేకత్రావస్థానం సంపన్నం; మన్యామహే సోఽయం నవ్యఏవ ప్రసంగఇతి. అతఃపరం ప్రచాల్యమానాతు మహాసమ్మేళనపరిషదపి సర్వైః సప్రణయం నిరుహ్యేత. ప్రకటీక్రియేతచ వాస్తవం ధర్మతత్వం. సంపద్యేతచ తతః సర్వేషాం నిరవధికం శ్రేయఇ త్యాశీర్భి రభినందయంతః స్వం నిర్ణయ మధస్తా త్ప్రదర్శయామః.

—* నిర్ణయాః. *—

౧-౩ స్త్రీణాం వివాహే గర్భతోఽష్టమవర్షో ముఖ్యః కాలః; నవమ శమౌ మధ్యమౌ; తదూర్ధ్వం యావదృతుదర్శనం గౌణః కాలః. నోర్ధ్వంతు సర్వథా నింద్యః.

అష్టమవర్షాత్ప్రభృతి యావదృతుదర్శనం పరిస్థిత్యనుసారే హనిషేధనియమనం సర్వథాఽయోగ్యం.

వృషలీత్వబోధకవచనానాం ధర్మకార్యానర్హత్వే

అవాంతరశ్రేణీషు పరస్పరం వివాహా నింద్యాః.

౬ ధర్మజ్ఞా మన్వాదయః. తేఽపి స్వాతంత్ర్యేణ కిమపి ధర్మపరివర్తనం కర్తుం నప్రభవంతి.

౭ త్రైవర్ణికవిధవావివాహః దంపత్యో ర్వివాహమోక్షశ్చ సర్వథా నిషిద్ధః.

౮ మ్లేచ్ఛచాండాలాదీనా మస్పృశ్యత్వం జాతితః, తద్భావాపన్నానాంచ కర్మతః.

౯ ధార్మికదృష్ట్యా ఇదానీంతనమ్లేచ్ఛానాం చండాలానాం చాస్పృశ్యత్వం దేవాలయసభాదిప్రవేశానర్హత్వం తద్భాండసంస్పృష్టకూపోదకగ్రహణస్య యోగ్యత్వంచ సర్వథా శాస్త్రేణానుశిష్యతే. తత్తు రక్షణీయమేవ.

౧౦ మంత్రగ్రహణాదిరూప భాగవతధర్మదీక్షా ఏతస్మిన్ జన్మని ఉత్కృష్టజాతిప్రాపికా నభవతి.

౧౧ యవనాదిజాతి ర్జన్మసిద్ధైవ.

౧౨ ప్రణవరహితేషు కేషుచిన్నామ మంత్రేషు జాతివిశేషో నప్రతిబంధకః (సర్వే ధర్మాచార్యాః) విశిష్టవిధివిషయా న్మంత్రా న్మత్వా అన్యత్ర ప్రతిబంధకఏవ. (తెంగలే సంప్రదాయినః శ్రీవైష్ణవాః.)

౧౩ శూలపాణ్యాదృతవ్యవస్థానుసారేణ దేవలస్మృతేః ప్రామాణ్యే నకించి ద్బాధకం.

౧౪ బలా ద్దాసీకృతస్య మ్లేచ్ఛాది సంసర్గే త్రివర్గ మన్వాద్యుక్తవ్యవస్థాఽవిరోధేన ప్రాయశ్చిత్తేన శుద్ధిః ; కారావిరుద్ధా. కామతో మ్లేచ్ఛస్త్రీగమనే సకృత్కృతేఽపి ఏకామత్ర భోజనరూపగురుతరసంసర్గే కామత శ్చతుర్భి భ్యస్తేఽపి పాతిత్యమేవ. ఏకపంక్త్యుపవిష్టభోజనాదౌతు కా సంవత్సరేణ పతతి.

౧౫ పూర్వోక్తస్థలేషు నిర్దిష్ట తత్తదవధ్యుత్తరంతు కృతేఽపి ప్రాయశ్చిత్తేఽవ్యవహార్యతైవ. తథా విదేశ (విలాయత) ప్రత్యాగతేష్వపి.

౧౬ వ్రాత్యసంస్కారః స్త్రీపురుషపర్యంతం ప్రశస్తః.

౧౭ చాతుర్వర్ణ్యం జన్మసిద్ధమేవ నతు తజ్జన్మీయకర్మకృతం.

సర్వేషాం ధర్మాచార్యాణాం ఏతద్విషయాణి మహానుశాసనపత్రాణి పరస్తాత్ప్రకాశయిష్యంతే.

ధర్మప్రశ్నము

టంగుటూరుగ్రామనివాసియగు సీనయ్య ద్వైతమతస్థుఁడు. కొన్ని సంవత్సరములనుండి దుండిగల్ సభాపతి నారాయణగారి గృహములో నివాసముగా నుండుచున్నాఁడు. ఈయన బొమ్మరుసుపేట రామచంద్రరావుగారి ప్రథమతనూజను వివాహమాడియుండెను. ఆవిడ స్వమతధర్మమునకుఁ దొలఁగి భ్రష్టించినదై యొక తురుష్కుని సాంగత్యముతోఁ దనవారలందఱిని దృజించి వెళ్ళిపోయినది. భర్త బ్రాహ్మణధర్మము కుఁ దగు శ్రాద్ధాద్యంత్యకర్మమునే కాని ప్రాయశ్చిత్తాది కములే కాని చేసికొన్నవాఁడు కాఁడు. ఈవిషయములోఁ ద్రిమత
విజ్ఞాపనము దేశబంధుపత్రికాద్వారమున మ॥ రా॥ యాడ
కుశరావుదే॥ గారు పంపియుండిరి. కాని యింతవఱకు
హాశయు లొకరైనను శాస్త్రాభిప్రాయ మేమియో
యో తెల్పినవారు కారు. ఇది చాల నాశ్చర్యకరమైనది.
ప్రశ్నమున కుత్తర మొక బ్రాహ్మణమహాశయునికయినను
మెనా? ఎందుకనియుపేక్షించిరో తోఁచినది కాదు. సీనయ్య

యా భ్రష్టించిపోయిన భార్య నిమిత్తముగా శ్రాద్ధా ద్యంత్యకర్మము చేసికొనకపోయినను బతితసంసర్గ దోషనివృత్తికై సామాన్యప్రాయశ్చిత్తాదికములైనను జేసికొన్నవాఁడు కాఁడు. ఒకనాఁటి సాంగత్యపుఁ బ్రేమతో నెట్టిస్త్రీ యయినను భర్తను దలిదండ్రులను వదలి పరపురుషునితో వెళ్ళనేరదుకదా! ఇల్లువెళ్ళుట కధికసం॥ రములు గడవకపోయినను సామాన్యముగ మాసములైనను గడచియుండునని నమ్ముటకు సంశయముండునా? ఉండనేరదు. ఆతురుష్కుఁడు స్త్రీ నెంతకాలమునుంచి తనకామాంధకారనివృత్తికై ప్రేమాతిశయమున నధీనపఱచుకొన్నాఁడో తోఁచినది కాదు. ఇట్టిస్థితిలో సీనయ్యకు గొప్పదోష ముండకపోయినను బతితసంసర్గదోషమేని యంటియుండునా లేదా? విమర్శనీయాంశమైయున్నది. ఇట్టిసీనయ్య తోడను నతనియత్త [భ్రష్టించిపోయినస్త్రీతల్లి జానకమ్మ]తోడను దుండిగల్ సభాపతి నారాయణగారు సపంక్తిభోజనాదికార్యములు జరుపుచున్నవారు. వీరిట్లు చేయవచ్చునా? పతితసంసర్గదోషము వీరి కంటునా లేదా?

ఈనారాయణ పంక్తి కర్హుఁడౌనా కాదా? వీరితో సపంక్తి భోజనము చేయువారలకు శాస్త్రాక్షేపణ యేదయినను నుండునా యేమి? తెలియఁజేయఁగోరువాఁడను. బ్రాహ్మణోత్తము లందఱికిఁ గూడ నీవిషయములోఁగర్తవ్యమేమియో తెలుపఁగలందులకు ప్రార్థన.

అభినవసరస్వతీపత్రికాధిపతులగు బ్రహ్మశ్రీ పట్టాభిరామశాస్త్రిగారికిని బ్రహ్మశ్రీ దేశబంధుపత్రికాధిపతిగారికిని నమస్కారమనవి యేమనఁగాఁ బైవిషయములందు శాస్త్రాభిప్రాయ కర్తవ్యమెద్దియో పత్రికాముఖముగాఁ దెలియఁజేయు.

బాకరాజు రాజేశ్వరరావు దేశ.

యాదగిరి సౌకర్యము

—(o)—

నిజాము రాష్ట్రమునకుఁ జేరిన నల్లగొండజిల్లా భువనగిరితాలూకాలో యాదగిరియను నద్రియొకటి యలరారుటయు దీనిపై లక్ష్మీనృసింహనామమున దేవుఁడొకఁడు దీపించుటయు నీదేవున కేఁటేట మార్గశీర్ష పూర్ణిమకు మహోత్సవములు జరుగుచుండుటయు నందుఁ దత్తదధికారానుగుణముగాఁ బండితులకు బహుమానములు చేయుచు విద్యాభివృద్ధికి వీలుగలిగించుటయు నన్యాక్రాంతములైన యచటి యర్చకత్వ యాజమాన్యములు కీర్తిశేషులైన బీరకాయల రామారావుగారు వ్యవహారద్వారమున రాయగిరివాస్తవ్యురాలైన రాధాబాయికి రాఁబట్టిపెట్టుటయు రాధాబాయి భర్తయైన సీతారామయ్యగారును రామారావుగారి యౌరసులైన హనుమంతరావుగారును నైక్యభావ మవలంబించి యాస్వామికి జరుగఁదగిన యఖిలకార్యములును నంతయుఁ దిలలోపము లేకుండ నిర్వర్తించుచు నంతకంత కభివృద్ధికిఁ దెచ్చి యశ మార్జించుచుండుటయు నాదిగాఁగల యనేకవిశేషము లభినవసరస్వతీపారకుల కవగతము లయియే యున్నయవి. కావునఁ జర్విత చర్వణముగా మరల వానినే వర్ణింపక నూతనాంశములు కొన్ని నుడువుచున్నవాఁడను. యాదగిరి యవిచ్ఛిన్నపాషాణమయమైన యచలగుటఁ బైని వాననీళ్ళచే నిండెడి యొక జలాశయముతప్ప వాపీకూపతటాకాదులు వర్తింపవు. ఆయొక్క జలాధారమే యాత్రికులకు నాధారమై స్నానపానాదులేకాక శౌచనాదులుసహి వఁగినదై కలుషితమైన సలిలమే కలిగియుండెను. ఎట్టిసుకు నింతకుమించిన దెద్దియు నిచట నెసఁగకునికి నీనీటనే యెల్ల వర్తించుకొనుచు నెటులో యాయాత్ర చేయుచుండిరి. హంసం శునోచ్ఛిష్టం స్వల్పం తదపి దుర్లభ మన్నట్లు లాజల నభావముగలిగెను.

స్వనామము సార్థకముగా క్షయసంవత్సరము జలదాగమ రహితమై యఖిలలోకమును నలమటపెట్టుట యందఱును నెఱింగినదే. అయ్యబ్దమున యాదగిరిపై నాచమించుటకును నంబువులు లేక యాత్రికులును ననవరతము నట వసింపకతప్పని యర్చకులును నార్తులై యటఁ బ్రదక్షిణాదులం బరిచరించుచుఁ బడియుండు ప్రజలును నెంతదురవస్థలైనను ననుభవింపవలసివచ్చెను. అయిదాఱునూఱుల యడుగుల యౌన్నత్యమున నలరు నాగట్టు మీఁదికి విడిమానిసి యెక్కుటకే విశేష శ్రమ మగుచుండును. అట్టిచోఁ బర్వతముక్రిందనుండు బావులనీరు పైకిఁదెచ్చుకొని పలుకష్టములు పడవలసినవారలైరి. అట్టియిక్కట్ల నవలోకించి ధర్మకర్తలగు బీరకాయల హనుమంతరావుగారును నర్చకు (యజమాను)లగు సీతారామయ్యగారును నధికవ్యయప్రయాసలకోర్చి యధస్స్థితాంధువులనుండి యంత్రద్వారమున నద్రిమీఁది కంభస్సుల నడిపించి యత్యంతసౌకర్యముం గలిగించిరి. పదిపదియేనువేలరూపాయల వ్యయమును భరించి భగవద్భక్తులగు ప్రాగుక్తు లొనరించిన పని బహువిధంబులం బ్రశంసింపఁదగియున్నయది. పసరువట్టిన పాథస్సునే పానము సేయవలసిన ప్రతిబంధము ప్రజలకుఁ దప్పిపోయినది. వంట యిండ్లలోనే వలసినన్ని మంచినీళ్ళు. వేయేల, ఎక్కడఁగావలెనన్న నక్కడనే స్వచ్ఛమగు జలమగుట యాత్రికులందఱు నానందసముద్రమున మునుఁగనయ్యెను. ఆపసరుపట్టినపయస్సులైనను బ్రజ వసించు ప్రదేశమునఁగాక పదిపదుల పదముల పైభాగముననే పరంగుటవలన నొక్కొక్కబిందె యూర్ధ్వభాగమునకుఁ జేర్చుటకే పెక్కుశ్రమలు పడు యాత్రికులును వంటబ్రాహ్మణులును గూర్చున్నచోటినుఁ గదలకుండఁ గోరినంత వారి పడయఁగలుగుట మహాభాగ్యమనకతీరదు. ఇట్టి

మహాభాగ్యముగలిగించిన హనుమంతరావుగారును సీతా-

గారును నెంతయు సంశ్లాఘ్యులు. ఈవిషయ మీక్షించిన ని

లీపర్వతముపై నెన్నియో సౌకర్యములు గలిగించి ం

నెక్కువప్రసిద్ధికిఁదెత్తురని యెంచవలసివచ్చుచున్నది.

కాయురారోగ్యైశ్వర్యము లిచ్చుటకు యాదగిరి లక్ష్మీన

డభ్యర్థితుఁడు.

అంధకుఁడు భృంగిరిటియనుపేరి శివభక్తుఁడగుట

శా॥ "ఈదృగ్వైర్యసమన్వితుండవని ని న్నే గుర్తింపంగ లే విభూ!
ప్రాదుర్భూతమదాంధతం దలఁచు దుర్భావ ప్రసంగించితిన్.
నా దౌరాత్మ్యవివేకహీనతలకున్ న్యాయ్యంపు శిక్షాక్రమం
బో దేవేశ్వర! నీ యొనర్చుపని. యెంతో శ్లాఘ్యమై యొప్పెడిన్. ౪౦౩

తే॥ నీతిరహితున కొదవు విద్యాతిశయము సిరియుఁ జిరకాల ముండవు. సిద్ధమిద్ది.
అతిమదాంధుఁడనగు నాదు నలఘుబలపరాక్రమైశ్వర్యరాజ్యసర్వస్వమట్లు. ౪౦౪

తే॥ పాపకర్ముఁడఁ. బాపుఁడం. బాపభవుఁడ. మఱియుఁ బాపాత్ముఁడను నేను గరళకంఠ!
అఖిలపాపహారుండవై యభవ! నీవు నన్ను రక్షింపుమయ్య. నిన్ సన్నుతింతు ౪౦౫

సీ॥ శూలంపు వ్రేట్లకుం దూలిపోయి కరంబు శోకాకులిత మానసుండనైతి.
నధమాధముండనై ప్రధనంబునను నీదు చేతిలోపల వచ్చి చిక్కుపడితి.
నధికతరైశ్వర్య మంతయుం గోల్పోయి దీనత్వమున నీవె దిక్కటంటి.
భాషించుటకుఁగూడ బలములే కింతయుం బార్శ్వభాగంబుల వ్రాలుచుంటి.
నిట్టి యాపన్ను రక్షింపవే మహేశ! శరణుచొచ్చితి. మనసు నీచాయతిరిగె.
సర్వపాపక్షయంబైన సమయమందె భవునిమీఁదికిఁ జిత్తంబు పరువులెత్తు.

తే॥ శివుని బూజింపనటువంటి చెనటిప్రజకు వచ్చిపోయెడిదినములే చచ్చిపోవు
వారలకుఁగూడఁ గ్రమముగా వచ్చిపోవు బ్రదికియుండిన యటువంటి ప్రజకె కాక.

సీ॥ చెడు కుష్ఠగదమునం జేసి యత్యంతంబు మేనెల్లఁ జెడిపోవువానికేని
తెగులుగొంటయి సదా తీఱని వ్యథతోడ వర్తించునటువంటివానికేని
యంఘ్రిలోపమున నొక్కడుగిడుటకునైన వశముగా కల్లాడువానికేని
సవిధంబునందగు శంఖధ్వనుల్గూడ వీనులంబడనట్టివానికేని
యెవనిచేతఁ బరమశివుఁడు దైవతబుద్ధిఁ గొలువఁబడఁడో వానికులమునందుఁ
గలుగకుండుఁగాక కటకటా! జన్మంబు పార్వతీశ! సకలపాపనాశ! ౪౦౭
విడిచినాఁడను నేను వివిధాఘములకును నాదికారణమైన యసురభావ.
ముజ్జగించినవాఁడ నొకమాట త్రైలోక్యరాజ్యంబుకూడ విరాగినగుచు.
వదలిపెట్టినవాఁడ వాస్తవంబుగ నాదు పుత్రపౌత్రుల బుద్ధిపూర్వకముగ
వలఁదోసినవాఁడ నష్టవిధైశ్వర్య మగ్నిసాక్షిగఁ బెండ్లియైన స్త్రీల.
కుట్టుకొనని నీదు పదపద్మములను సరిగ మూఁడుపరులు వచించుచున్నాఁడ రూఢిఁ.
గాన నను విడిపించి సత్కారణతోడ స్వాగతంబొనరింపుమీ సాంబ! యింక,"

వ॥ అనినవిని గతకల్మషుంగా నెటింగి శూలంబునుండి మెల్లనదించి వినయ వినమితగాత్రుండగు నాతనికి భృంగిరిటియని స్వయంబుగం బేరువెట్టి ౪౧౦

తే॥ “ నందికంటెను మతి గజాననునికంటె నమ్మహాకాళుకంటెను నగ్గలంబు
వల్లభుఁడవైతి నాకు. నీవారిఁ దలఁచుకొనక సుఖముండు నాతోడఁ గొడుక ! నీవు”

వ॥ అని వక్కాణించుటయు వాఁడు వల్లెయని నమస్కరించి గణంబులంజేరి శంకరు నాశ్రయించి యుండె. నంతఁ దత్తనయుండగు వృకుండు నిరుత్సాహుండై మహాభయంబున హతశేషులం గూడుకొని యంభోధిం బ్రవేశించె. సంక్రందనుండు సంతోషంబున శంభునకు జోతవెట్టి తదాజ్ఞం గైకొని యమరావతి కరిగి ముజ్జగంబు లేలుచు హవిర్భాగంబు లనుభవించుచుండె. వృకుండు సాగరంబు వెలువడి జంబూ ద్వీపంబున కేగి తండ్రి తపముండిన హాటకేశ్వర క్షేత్రంబు సిద్ధిప్రదంబని తలంచి యొరులెవ్వరును నెఱుంగకుండ బ్రహ్మను ధ్యానించుచు వాయుభక్షకుండై కొన్ని యేండ్లును జలాహారుండై కొన్నియేండ్లును జితేంద్రియత్వంబునఁ బుడమిపయి బొట్టన వ్రేలు మోపి తపంబొనరించుటయుఁ గమలాసనుండు సంతుష్టుండై తపంబునకు మెచ్చి గర్తామధ్యగతుండగు వాని డగ్గఱి ౪౧౨

—♦ వృకుం డింద్రపదవిం బొందుట. ♦—

క॥ “ ఓహోహోవృక ! యిఁక నతిసాహసపదమైన తపము చాలింపుము. నీ
యీహితమైన వరంబెదో వ్యాహరింపు. మిడిపోవ వచ్చినవాఁడఁ ” ౪౧౩

వ॥ అని పలుకుటయు వాఁడిట్లనియె. ౪౧౪

క॥ “ తుష్టింజెందితివేని మదిష్టంబగు వర మొసంగ నే తెంచితివేఁ
గష్టంబని భావింపక నష్టజరామరణుఁగాఁగ ననుఁ జేయు విధీ ! ” ౪౧౫

వ॥ అనియిట్లు కోరుటయు విధాత ౪౧౬

ఆ॥ మత్ప్రసాదమునను మరణంబు జరయును నీకు సంభవింప వో కుమార!
యేమొ యనియెననుచు నీవిషయంబున సంశయింపఁబోకు. సత్యమిద్ది.” ౪౧౭

వ॥ అనివాక్రుచ్చి యదృశ్యుఁడగుటయు వృకుండు కృతకృత్యుండై సర్వర్తు కుసుమోజ్వలంబగు రైవతగిరికిఁ జని నిజామాత్యులతో యోజించి త్వరితంబుగా దైతేశుపైకి దండెత్త నతండు వాని బ్రహ్మవరంబున జరామరణవర్జితుంగా నెఱిఁగి సర్వసుపర్వసహితంబుగా సత్యలోకంబునకుం జనియె. మహాబలుండగు వృకుఁ సంతసించుచు ససైన్యపరివారంబుగా స్వర్గంబుం బ్రవేశించి దేవరాజ్యపదం బునకు మునిచేఁ బుష్పోదకంబుల నభిషిక్తుండై హవిర్భాగంబులకుఁగా వసురుద్రా

మరుత్ప్రముఖదేవతాస్థానంబుల నసురుల నెలకొల్పి యథేచ్ఛ జగంబుల శాసింప మొదలిడిరి. బలవీర్యధైర్యామర్షంబుల వాఁ డంధకునకు వేయిరెట్లధికుండై లోకంబుల క్షోభింపఁజేయ నదియెఱింగి జనులెవ్వరును యజ్ఞయాగాదులు చేయమానుకొనిరి. యెవరేని చేసిన నమరసంతృప్తికిఁగా నతిగుప్తస్థలంబునం జేరి యాచరించెడివారు. స్వర్గతులగు రాక్షసులు భూలోకంబునం దమ్ముఁగూర్చి హవిస్సులిచ్చువారు లేకునికికి సందేహించి. రంత వృకుండు కుపితుండై ౪౧౯

—* ఏకాదశీవ్రతమాహాత్మ్యము *—

క॥ "ఎవడేని వేల్పులకుఁగా నవనీస్థలి దానహోమయజనంబులఁ దా
సవిధి నొనరింపఁ గడఁగిన నవలీలం జని వధింపుఁ డస్మదనుజ్ఞన్"

వ॥ అని యానతిచ్చుటయు బలవంతులగు పలలాశను లిలాతలంబునకు దిగి గుప్తంబుగా సర్వత్ర సంచరించుచు జపహోమస్వాధ్యాయ పరాయణుఁ డెవఁడేని కనఁబడినఁ గఱకుకత్తులం దఱిగివైచుచుండి. రట్టియెడ సాంకృతియను మునివరుండు తొల్లి వృకుండు తపించిన బిలంబున ఛన్నవిగ్రహుండై గుప్తంబుగం దపంబు సేయఁ బరుషాక్షరంబుల భర్త్సించుచు సమీపించి తదగ్రంబున గంధపుష్పాక్షతలం బూజితమై హస్తచతుష్టయంబుచే నలరారు హరివిగ్రహంబు నవలోకించి యాయుధంబుల యమివరేణ్యుఁ బ్రహరించుటయుఁ దళతళమను తదాయుధంబులు మొక్కవోయి చంప సమర్థంబులుగాకునికిని వారు వైలక్షణ్యంబువొంది వృకునికడ కేగి ౪౨౦

తే॥ "ఒక్కబాపఁడు తొల్లి దివౌకసులకు జడిసి నీవు తపంబున్న స్థలమునందు
హాటకేశ్వరమున విష్ణునర్చ తనదు నగ్రమున నిల్పి యొంటిమై నధికనిష్ఠ ౪౨౧

తే॥ తపము సేయంగఁ గనుగొని యపుడు మేము మొత్తమొత్తంగఁ గత్తులే మొక్కవోయెఁ
గాని యాతని మెయి కసుగందదయ్యె. నెద్ది యుచితమొ యదిచేయు మింక నీవు"

వ॥ అనినవిని వృకుం డాగ్రహంబున రయంబ తత్సవిధంబున కరిగి కృష్ణవిగ్రహంబును గుహాయవలికిం జిమ్మివైచి పదింబదిగ నదలించుచు నీకాల నాకాలం దన్ని

క॥ "నాకుం బగవాఁడగు నల వైకుంఠు భజించువాఁడు వధ్యుఁడు నాచేఁ
గైకొందు దొంగతనముగ నా కేశవుఁ గొలుచు నీదు నసువుల నింకన్" ౪౨౪

వ॥ అనిపలికి ఖడ్గంబున వ్రేయుటయు నది పదనుగలదయ్యుఁ దద్గాత్రంబునకుఁ దగిలి నూఱుముక్కలయ్యె. నంతతో విడువక యత్యాగ్రహంబునఁ దత్సాంకృతి నామక భూసురశ్రేష్ఠుండు ౪౨౫

ఆ॥ "కాళ్ళు రెంటితోడఁ గడు దౌష్ట్యమున నీవు నన్నుఁ దన్నెదవుర దున్నపోత!
మరలఁ దన్నకుండ విఱుగఁబో నీకాళు లీక్షణంబ సారసాక్షు కరుణ" ౪౨౬
వ॥ అని యనునంతమాత్రంబునఁ బంచశీర్షంబులగు పన్నగంబులుంబోలె వాని కాళ్ళు రెండును విఱిగి ధరం బడుడుఁ దత్సైన్యంబులును విశేషించి తరుణీజనంబులును రుదితంబు లొనరించిరి. త్రిదశాలయు లదివిని పదింబదిగ నేతెంచి తదనీకిని పయిం బ్రిదరంబులు గురియుటయు హతశేషు లధోలోకం బాశ్రయించిరి. వృకుండు కుంటియై వేలందులుం దానును వెక్కి-వెక్కి యేడ్చి వెండియు విరించినిగుఱించి తపింప మొదలిడియెఁ. బాకశాసనుండు ప్రాప్తరాజ్యుండై ప్రణష్టకంటకంబుగం బరిపాలించె. ధరాతలంబున మరల ధర్మకార్యంబులు ప్రవృత్తంబులయ్యెఁ. బెద్దకాలంబునకుఁ బితామహుండు ప్రీతుండై వివరమధ్యగతుండగు వృకు సమీపించి ౪౨౭
క॥ "వృక! మెచ్చితి నీతపమున. కిఁకఁ దడయక యిష్టవరము లిచ్చెద. శంకింపక దుర్లభార్థమేనియుఁ బ్రకటింపుము హృదయగతము భయపడకుండన్" ౪౨౮
వ॥ అని వక్కాణించుటయు వాఁడు ౪౨౯
క॥ "తుష్టుండవైతివేని యభీష్టము నెఱవేర్చెదేని యిప్పుడ యస్మన్నష్టాంఘ్రులు దయసేయుము. కష్టించుచునుంటిఁ గుంటికాళ్ళఁ గరంబున్"
వ॥ అనినవిని వనజాసనుండు వానిం దోడ్కొని సాంకృతి సవిధంబునకుం జని సాంత్వపూర్వంబుగా నిట్లనియె. ౪౩౧
క॥ "నావాక్యము పాటించుచు నీవృకు పంగుత్వ మపనయింపఁగ వలయున్. గావలుఁడె యగునుగాక మహీవిబుధ! యనుగ్రహింపవే యెట్లైనన్" ౪౩౨
వ॥ అనవుడు సాంకృతి ౪౩౩
తే॥ "ఇష్టగోష్ఠులయందేని యెపుడు నేను బలికియెఱుఁగ నబద్ధ మోభారతీశ!
యట్టినియతవ్రతంబు నేఁ డెట్టు మరల విడిచిపెట్టంగవలయునో నుడువు మీవ"
వ॥ నావుడు దేవజ్యేష్ఠుండు వెండియు నిట్లనియె. ౪౩౫
ఆ॥ "భక్తుఁ డీవృకుండు పాత్రుండవీవు నా. కగ్గలంబు ప్రియుఁడ. వట్లుగాన
ననఘ! యుష్మదుక్త మనృతంబుఁజేయలే కిట్లు వేడుచుంటి నేను నిన్ను" ౪౩౬
వ॥ అనియిట్లు వాక్రుచ్చుటయు నమ్మునీశ్వరుండు ౪౩౭
తే॥ "వీఁడు దుర్మార్గుఁ డెంతయు. వేల్పులయు విశేషముగ నాదుగురుఁడైన శ్రీధరునియు
నహితమున నుండువాఁడు. కుంటయివసింప నర్హుఁడగు. ద్విజద్రోహుఁ. డధికపాపి.
తే॥ జరయు మరణంబు లేకుండ సల్పితీవ. యట్టి బలవంతునకుఁ గాళ్ళు నమరునేడల
నరసురాసురసహితమైన జగమెల్లఁ బాడుసేయంగఁగడగెడు వీఁడు నేఁడు. ౪౩౯

ఆ॥ కాన నుండనిమ్ము కాళ్ళు లేకుండనే జరుపకుము వికల్ప మరసి మరల.
ముజ్జగములు సౌఖ్యముగనుండఁ జింతింపవలయు నీవుగూడఁ దలపునందు ”

వ॥ అనివచించుటయుఁ దమ్మిచూలి ఋషియు నిట్లనియె. ౪౪౧

ఆ॥ “ వానకాలమునం బ్రయాణంబు దుర్ఘటం బందు మొదలె కుదుర దాహవమున.
కెండకాలమునను హేమంతమునను నిరంతరాయముగను నది పొసంగు. ౪౪౨

తే॥ అట్లుగావున వార్షికంబైన నాల్గునెలలు వృత్రునకుఁ బాదము ల్గలుగునెడల
నప్పు డఖిలజగంబుల కరుగలేక తగుపనుల్ సేసికొనుచు స్వస్థలి వసించు. ౪౪౩

ఆ॥ కాన దానవేంద్రుఁడైన యీవృత్రుఁడు దాఁ గాళ్ళుగలిగియుండుఁగాక యపుడు.
దేవతలకు భూమిదేవతలకు దీన నొలయుబాధ లెవియు నుండఁబోవు. ౪౪౪

క॥ ఏవంవిధముగ నగుచోఁ దావక మైనట్టివాక్కు తథ్యంబును గా.
దీవృత్రుఁడు నన్నుఁ గూరిచి కావించిన తపమును వితగాక ఫలించున్ ” ౪౪౫

వ॥ అని యిట్లు పలికి మహాత్ముఁడగు తత్సంక్రతుచేఁ దథాస్తనిపించుటయు
వృత్రునకు వెండియుఁ జరణంబులువచ్చె. శీతాతపసమయంబులఁ జెలియలుం దానును
దక్కుంగల బందుగులును బర్హిర్ముఖులతోడి బలువిరోధంబునం బలవరించుచుఁ బడి
యుండినను జలదాగమంబుగల చతుర్మాసంబులును భయంకరుండై ౪౪౬

సీ॥ వేధించు నీర్ష్యమై వృద్ధశ్రవోముఖ్యబృందారకులను దత్సుందరులను.
బాధించు నలుకమై బ్రాహ్మణప్రముఖాఖిలావనీజనముల ననఘుతముల.
శోధించు బలిమిమై క్షోణిఁ గూలందోసి పట్టణంబుల నెల్ల పల్లియలను.
ఛేదించు వీఁకమైఁ జెట్టొక్కటియువీడ కుద్యానవనముల నుటజములను.
నివ్విధమునఁ బెట్టు నిడుములు పడలేక క్షీరవారినిధిని శేషశయ్యఁ .
బవ్వళించియుండు పద్మాక్షుదండ నానెలలు నాల్గు గడపి నిర్జరాళి ౪౪౭

వ॥ వెండియు వృత్రాసురుండు విగతపాదుఁడగుటయు నష్టమాసంబులును
హర్షాన్వితులై యమరావతి నలంకరించుచుండి. రట్లనేకాబ్దంబు లరుగుడు నాషాఢ
మాసాంతంబున హరిహయుం డాచార్యు నాలోకించి ౪౪౮

పృథ్వి॥ “ గురూ ! మరల వర్షముల్ గురియువేళ వచ్చెన్. వృత్రా
సురుండు ధృతపాదుఁడై సురలపై. బడున్ రౌద్రతన్.
సరీసృపశయానుఁ డౌ సరసిజాక్షునొద్దం బయ
స్సరిత్పతి వసింపఁగం జనఁగనౌ నికన్ వేలుపుల్.

సీ॥ గగనభాగస్థ ప్రాకారావృతములైన చంద్రకాంతోపలసౌధములను
హంసతూలికలపై నమరుపంబడిన హొంబట్టుదిండ్లంగ్రాలు మంచములను
రతనముల్తాపి స్వర్ణమున నిర్మితములై శయనీయమైన యాస్తరణములను
గలధౌతఘంటికాకలితంబులౌ గజవాజిముఖ్యవిచిత్రవాహనముల
నతిహితములైన యితరపదార్థములను విడిచి కడుదీనతం బురి వెడలిపోయి
సతతముఁ బరాశ్రయంబున వెతలఁబడుట మన కభావ్యంబగుంజుమీ మంత్రివర్య!
తే॥ కాన మౌనీంద్ర! మామీఁదఁగరుణయుంచి వ్రతమొ హోమమొ నేమమో మతినిలెస్స
యోజనముచేసి వాత్రువ్వ మొకయుపాయ. మనుభవింపంగఁజాల మీయలజడులను.
తే॥ దేన స్వకళత్రశూన్యంబుగాని శయ్య స్వగృహముం బాసిపోవమి సంఘటిలునొ
దాని వాత్రువ్వుమయ్య స్వస్థానచలనమునను నిర్విణ్ణమయ్యె నామనసు మిగుల.
కం॥ ఏడాదికి నాలుగునెల లేదకొ భయపడుచుఁబోయి యిల నిజభార్యన్
వీడి యొకండఁ బరుండుచు నూడిగపుంబ్రహ్మచర్య మొనరుపవలసెన్."
వ॥ అనినవిని బృహస్పతి తడవుధ్యానించి శతక్రతువున కిట్లనియె. ౪౫౪
తే॥ "విష్ణునారాధనముహొంటె విబుధనాథ ! కల దశూన్యశయననామకవ్రతంబు.
దానిఁజేయుము క్షీరయాదఃపతిష్ఠుఁడైన యాహరి తీర్చు నీయభిమతంబు
ఆ॥ పట్టుపఱుపులందుఁ బవళించుచును నీదునిలయమందె యుండఁగలవు నీవు
సర్వశత్రువులును సమసెద రాజలశాయికరుణవలన సత్వరముగ" ౪౫౬
వ॥ అనియిట్లు వక్కాణించి యాయనచే నశూన్యశయనవ్రతం బాచరింపఁజేయు
టయు భగవంతుండగు విష్ణుండు సంతుష్టుండై ౪౫౭
కం॥ "ప్రీతుండనైతిఁ ద్వత్కృతచాతుర్మాస్యవ్రతమున శతమన్యూ ! నీ
చేతస్సునఁగలకోరిక నాతోఁజెప్పుకొను మిత్తు నాతోడింకన్" ౪౫౮
వ॥ అనుటయు నింద్రుండిట్లనియె. ౪౫౯
తే॥ "విష్ణుదేవ ! దురాత్ముఁడౌ వృకునివలన నేనుబొందుపరాభవం బెఱుఁగుదీవు
నే నొకెన్మిదినెలలేల నేలు నాల్గునెలలు తానును ముజ్జగంబులను వాఁడు. ౪౬౧
ఆ॥ ఇట్లు తెలిసికొనుచు నెంతయు నామీఁదఁ గరుణయుంచి యెల్లకాలములును
నాకు రాజ్యముండువీఁక విధింపుమీ యిందిరేశ ! యసురబృందనాశ !" ౪౬౨
వ॥ అని యిట్లు వాకొ్రిచ్చుటయు విష్ణుదేవుండు [యుండ
తే॥ "జరయు మృతియును లేకుండ సల్పియుండె బ్రహ్మ వాని నిఁ కవ్వాఁడు బ్రదికి
నీవు త్రైలోక్య మెబ్భంగి నేలనౌను ? నైనను హితంబు నీకునై యాచరింతు.

ఉత్సాహము॥ వానకాలు నాల్గునెలలు వాసవా! రమాయుతం
బేను బాలకడలి వెడలి యేగి హాటకేశ్వర
స్థానమున శయింతు నంతఁ దద్ధరంబునన్ సదా
మేను నెత్తలేక వాఁడు మిడుకు చంద యుండెడున్. ౪౬౫

మ॥ ప్రతిసంవత్సర మిట్లునీకు హితముల్ భావించు చందుండు. సం
భృత రాజ్యుండవు కమ్ము. పొమ్ము దివికిం. బ్రీతుండవై యమ్మ నీ
వతివర్షాసమయంబులందును భయంబందంగఁబో కింక నీ
వ్రతమందుండు ననున్ గుతించి ప్రజ నిర్వర్తింప నిష్టాప్తియా" ౪౬౬

వ॥ అనియిట్లు వచియించి హృషీకేశుండు స్వరాజ్యపరివృద్ధిపొందె నిశ్చేష భయుండగు నిర్జరేశుం బంపించి యేఁటేట నాషాఢశుద్ధైకాదశీదినంబున హాటకేశ్వర క్షేత్రంబున కరిగి ప్రయత్నపూర్వకంబుగా వృకాసురుపైఁ బవళించుచుండుటయుఁ దదాక్రాంతుండగు వాఁడు భారాతిరేకంబునం బ్రపీడితుండై చచ్చినట్లు పడియుండెడి. నాల్గు నెలలును నట్లుండి విష్ణుండు వెండియు బాహుళశుక్లైకాదశీతిథిం బ్రబుద్ధుండై పాలసంద్రమునకుఁ బయనంబు సేయుటయుఁ బలలాశి బ్రాహ్మణశాపంబునఁ బంగువై పడియుండెడు. నట్లు హరి యానాల్గునెలలును సఘాత్ముఁడగు నసుర భయంబున హాటకేశ్వరంబునం దధివసించు. భగవంతుఁడగు యజ్ఞపురుషుం డప్పుడు పన్నెండి భాగంబును స్వీకరింపమి నవనీజనంబులచే నఖిలయజ్ఞక్రియలును నాచరింపఁబడ. వట్లన్నప్రాశన చూడాకర్మంబులు దప్పఁ గన్యాదానాది నిఖిలశుభకార్యంబులును నిషిద్ధంబులు. జగన్నాథు శయనసమయంబున సలుపంబడు సకలశుభకర్మంబులును వ్యర్థంబు. లయ్యవసరంబునం జాచరించు వ్రతనియమంబు లధికఫలంబులగుట నత్యంతయత్నంబున హరిసంతృప్తికై ప్రశస్తులగునది. శయనబోధనైకాదశీదినంబుల జరుపంబడు యత్కించిత్కర్మంబును నక్షయఫలంబగు. నశూన్యశయనవ్రతంబె యాచరితంబుగా నడుగవలసియే యుండు. దసురపై శయనించు నంబుజనాభుఁ డద్దాని కనంతఫలంబె యొసంగు. నట్లుచట శయనించిన యచ్యుతుండే యానతిచ్చెఁ. బాపాత్ముఁడై యెవఁ డయ్యేకాదశి నన్నంబుదినువానికి జ్వరమేని వచ్చియుండ వలయు. లేదేని యేదేని వేదనయేని యేర్పడియుండవలయుఁ. గావున నెన్నివిధంబులఁ జూచినను నవ్యంబగు హరివాసరంబునఁగూడ నన్నంబు భుజింపఁజనదు. శయన బోధనైకాదశుల నీక నడుగనేల. వార్షికంబులగు చతుర్మాసంబులును వాసుదేవుఁ బూజించువాఁడు వైకుంఠంబున వసియించు. దానంబులవలనను నవ్యవ్రతంబుల

వలనను నుపవాసంబులవలనను వచ్చు విశేషంబు లేమింజేసి సుత్తుండగు సుదర్శన
హస్తుఁ బూజించునది" యని సూతుండు నుడువుటయు శౌనకాదులు

—• చాతుర్మాస్యవ్రతనియమములు •—

సీ॥ "హరి నిదురించెడి యవసరంబున నింక నేయేవ్రతంబులం జేయవలెనొ
దైత్యారి శయనించు తఱిని గింకింమంత్రజపముల నిష్ఠమై జరుపవలెనొ
చక్రి నిద్రించినసమయమం దెటువంటి హోమంబులం జేయుచుండవలెనొ
విష్ణుండు పన్నుండువేళ బ్రాహ్మణులకు నేమేమిదానంబు లీయవలెనొ
యిడియునుంగాక నియమంబు లెట్టివపుడు పట్టవలయునొ చెపు"మంచుఁ బ్రశ్న సేయుఁ
టయును బౌరాణికాగ్రణియైనసూతుఁ డెంతయును నాదరంబున నిట్టులనియె.

సీ॥ కలితస్వరార్థావగాహాఘగార్వకమైన యజురాది వేదపారాయణంబొ
యష్టాక్షరద్వాదశాక్షరప్రభృతులౌ ముఖ్యమహామంత్రముల జపంబొ
వటపలాశాశ్వత్థవానీరధవళార్క సమిధాజ్యచర్వాదికము హవనమొ
కల్పోక్తవిధ్యుతక్రియముగాకుండంగ సాత్వికాహారమౌ సద్వ్రతంబొ
యేదొయొక్క నియమ మూఁదంగవలె మునీశానులార! శార్ఙ్గిశయనవేళ
నద్ది కొంచెమయ్యు నగ్గలంబు ఫలించు నంచు మును విరించి యనుటఁజేసి.

సీ॥ ఈనాల్గునెలలును నేకభుక్తము సేయ ధనము సమృద్ధమౌఁ దపసులార!
యీనాల్గునెలలు రేయి భుజింప సుమతియై సిరియు సురూపంబుఁ జెందు మనుజుఁ
డీనాల్గునెలలనా నేకాంతరోపవాసముల వైకుంఠధామము ఘటించు.
నీనాల్గునెలలు పస్తా నేహాఅహారి రాజసూయా ద్యధ్వరఫల మొందు.
విష్ణురశ్రీవుండు వృషమైఁ బరున్న యీనాల్గునెలలు మూఁడునాళ్ళ కొక్క
పరి భుజింప మగుడఁ బడఁడుతా సంసారసాగరమున జనుఁడు యోగులార!

సీ॥ ఒకనాఁడు పవలు వేఱొకనాఁడు నిశఁ దిన్న నబ్బు నగ్నిష్టోమయజ్ఞఫలము.
యాచితేతరమైనయది పసాపడినచో నొలయదు బంధువియోగ మెపుడు.
నెయినూనియలు వెట్టి నెత్తింటుకొనకున్న స్వర్గభోగంబులు సంభవించు.
నష్టలద్బ్రహ్మచర్యమున వర్తించుచో దేవయానముమీఁదఁ దిరుగు దివిని.
నీరదావృతి నలరు నీనెలలు నాల్గుమైని నూనియరాయక స్నానమాచ
రించి మధుమాంసములనువర్జించువాఁడు ముక్తుఁడేయగు సంయమిముఖ్యులార! ౭౨౦

సీ॥ శాకంబునందుండు శ్రావణమున బ్రహ్మ యటుగాన సంత్యాజ్య మప్పుడద్ది.
దధిలోననుండు భాద్రపదంబునం జక్రి. యట్లౌట విడువనౌ నపుడు దానిఁ.
బాలయందుండు నా శూలి యాశ్వినమున. దాన నపేయ మత్తఱిని నదియు.
నాభిషమందుండు రమ్మవ్వరుం గార్తికమునఁ. గాబట్టి దూష్యమదియపుడు.

౯ గోటేటి వేణుగోపాలరావుగారు, పోలీసుసబిన్‌స్పెక్టరు, ప్రత్తిపాడు
౧౦ చిక్కరాజు మట్టపల్లిరావుగారు, చెలకుర్తి.
౧౧ నారాయణరావుగారు, దాతారుపల్లె
౧౨ రంగరాజు గోపాలకిషన్ రావు దేశముఖుగారు-షాపురం.
౧౩ జూలూరి వెంకటరత్నంపంతులుగారు, గుంటూరు
౧౪ భాస్కరరాయని వెంకట రామయ్యగారు, వంగపల్లి
౧౫ బుడంపాటి సుబ్బయ్యగారు, మర్చంట్, కాకినాడ
౧౬ బేలూరి రామన్నగుప్తగారు, సదాశివునిపేట
౧౭ రాచూరి సుబ్బయ్యగారు - శ్రీ శ్రీ విరూపాక్షసంస్థాన ప్రధానమంత్రి
౧౮ ఘంటంభట్లగారి వెంకటభుజంగముగారు - ముసలాపురం
౧౯ దండు గుండేరావుగారు, కరణము - ముసలాపురం
౨౦ తిగుళ్ళ కృష్ణారెడ్డిగారు. పటేలు - ముసలాపురం
౨౧ కప్పగంతు సుబ్బారావుగారు - పోలీసుసబిన్‌స్పెక్టరు - కొమ్మాలపాడు.
౨౨ రంగావఝ్ఝల రంగయ్యగారు, నర్సారావుపేట
౨౩ మండ చినవెంకయ్యగారు, దండమూడి.
౨౪ శ్యామాపంతుల గోపాలరావుగారు - హైదరాబాద్.
౨౫ తిరుమలనల్లాన్ చక్రవర్తి వరదాచార్యుల అయ్యవార్లంగారు - శాతాపురం.
౨౬ కన్నయ్యగారిసంగయ్యగారు-ముసలాపురం
౨౭ చక్కిలం పాపయ్యగారు-ముసలాపురం
౨౮ తాళ్లవెలిమ లింగన్న మొకద్దంగారు-గడిపెద్దాపురం
౨౯ కిషన్ రావు దేశపాండ్యాగారు తాళ్లపల్లి
౩౦ వెంకటరాజయ్య, మక్తేదారుగారు - సీతారాంపురం
౩౧ సుబ్బారెడ్డి దేశముఖుగారు, క్షీరసాగరం.
౩౨ ఘంటపల్లి రామారావుగారు, సంగెం.
౩౩ చివుకుల శ్రీరామశర్మగారు- నాగులుప్పలపాడు
౩౪ రాయచూరి బండేరావుగారు, అయినాపురం.
౩౫ గజవాడ వెంకటాచార్యులుగారు, అల్లాదుర్గము
౩౬ కాకిరాల రామచంద్రయ్యగారు, పముదాపురము
౩౭ లక్ష్మీనారాయణ గౌడు సెట్టిగారు, అందోలు
౩౮ కొండంభట్లగారి వెంకన్న గారు. గుమ్మడిదల
౩౯ లింగాల సీతారామరెడ్డి బండారెడ్డి దేశముఖుగార్లు-నారాయణపురం
౪౦ చెన్నూరి నరసింహారావు దేశపాండ్యాగారు-పెదవీడు.
౪౧ కందాళం కేశవాచార్యులుగారు-కిచ్చన్నపల్లె.
౪౨ ఘంటపల్లి అమృతరావుగారు-సంగెం.
౪౩ మొసలి పాపిరెడ్డి మొకద్దంగారు-కొమ్మేపల్లె.
౪౪ మాణిక్యంగారి బాలచంద్రయ్యగారు-హైదరాబాద.
౪౫ ఓరుగల్లు కృష్ణారెడ్డిగారు, కేశవాపురము.

అభినవసరస్వతి

సంపాదకుడు - నాగరఖండస్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు

జానపాటి పట్టాభిరామశాస్త్రి.

ఇది యొకమాసపత్రిక. ఇందు వర్ణాశ్రమధర్మబోధక గ్రంథములును విమర్శనములును వ్యాసములును బ్రకటింపఁబడును. చందా సం॥ 1 కి రు 3-0-0

ఈ కార్యస్థానమున వెలకుదొరకు పుస్తకములు.

1	కరిణీశోద్ధారిణి [పూరి వీరభద్రకవి]	...	0	4	0
2	వాసంతికాపరిణయ నాటకము	...	0	4	0
3	కంసవధ నాటకము	...	0	8	0
4	చమత్కారమంజరి (సింహాద్రి వెంకటాచార్యులు)		0	4	0
5	విరూపాక్షపీఠగురుపరంపర	...	0	2	0
6	నీతిగీతులు (సుమతిశతకమునకు సంస్కృతము)	...	0	2	0
7	విశ్వబ్రాహ్మణశబ్దఖండనము, బ్రాహ్మణశబ్దవిచారము		0	2	0
8	విగ్రహారాధన ఖండనఖండనము	...	0	4	0
9	చిత్తూరుజిల్లాతీర్పు విమర్శనము (పత్రికాధిపతి)	...	0	4	0
10	సంగదోషము	...	0	3	0
11	అస్పృశ్యతానివారణ ఖండనము(మల్లాది రామకృష్ణచయనులుగారు)		0	8	0
12	వత్సలనీతిశతకము	...	0	1	0
13	నర్సారావుపేట శతావధానము (తిరుపతివెంకటీయము)		0	3	0
14	శల్యశబ్దవిచారము	...	0	2	0
15	పురశ్చరణము	...	0	2	0
16	శంతనురాజచరిత్ర	...	0	14	0
17	వర్ణవ్యవస్థ	...	0	4	0
18	స్వర్ణకారవ్యవహారము	...	1	8	0
19	శుద్ధాంధ్రహరిశ్చంద్ర చరిత్రము	...	0	10	0
20	అభినవశాకుంతల నాటకము	...	0	8	0
21	సూతసంహిత-ఆంధ్రము	...	2	0	0
22	స్కాందమహాపురాణాంతర్గతనాగరఖండము (౧ సంపుటము)		1	0	0
23	డిటో నాగరఖండము (౨ సంపుటము)		1	8	0
24	డిటో నాగరఖండము (3 సంపుటము)		1	8	0
25	భారతీయప్రబోధము (పిలుపాటి చిదంబరశాస్త్రి)		0	4	0
26	ధర్మనిర్ణయము.		0	4	0
27	భారతకథాతత్త్వనిర్ణయము(మల్లాదిరామకృష్ణవిద్వచ్ఛయనులుగారు)		0	4	0

అభినవసరస్వతీకార్యస్థానము, జానపాడు, పిడుగురాళ్ళపోస్టు,
గుంటూరు జిల్లా.